ఎరుకల విద్యార్థులకు దుస్తులు అందించిన ఖాసీంవల్లి

విశాలాంధ్ర-కాశినాయన : కాశినాయన మండలం లోని పిట్టిగుంట ప్రాథమిక పాఠశాల లో చదువుతున్న ఎరుకల విద్యార్థులకు ఉపాధ్యాయుడు ఖాసీం వల్లి స్కూల్ యూనిఫామ్ కుట్టించి ఆదివారం పంపిణీ చేశారు. మండలం లోని పిడుగుపల్లె, ఓబుళాపురం చెరువు వద్ద విద్యార్థుల తల్లిదండ్రులు చేపల కాపలా ఉన్నారు. వీరి పిల్లలు పిట్టిగుంట ప్రభుత్వ పాఠశాల లో చదువుచున్నారు.ప్రభుత్వం విద్యార్థులకు మూడు జతల యూనిఫామ్ దుస్తులను పంపిణీ చేసింది.అందరు విద్యార్థులు యూనిఫామ్ కుట్టించుకున్నా ఎరుకల పిల్లలు మాత్రండబ్బులులేక కుట్టించుకోలేదు. పేదరికం కారణంగా ఇబ్బందులు పడుతున్న ఎరుకల బిడ్డలను గమనించిన ఖాసీం వల్లి పది జతల యూనిఫామ్ దుస్తులు కుట్టించి ఆదివారం చేపల చెరువు వద్దకే వెళ్లి విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఖాసీం వల్లి మాట్లాడుతూ పేదవాడి బ్రహ్మాస్త్రం చదువేనన్నారు. విద్యార్థులు చక్కగా చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్నారు. అంబేద్కర్ ,మహాత్మాజ్యోతి బాపూలేవంటి మహానుభావులు చదువుతోనే గొప్పవారయ్యారన్నారు. రాష్ట్రపతిఅవార్డుగ్రహీత దాదాపీర్ ఖాసీంవల్లిని అభినందించారు. బడుగు, బలహీనవర్గాలకు చెందిన పేదవిద్యార్థులకు సహాయంచేయడం గొప్పవిషయమన్నారు. విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తమకు సహాయం చేసిన ఉపాధ్యాయుడు ఖాసీం వల్లికి కృతజ్ఞతలు తెలిపారు.

బీజేపీ, వైకాపా రాహుకేతువులు : తులసీరెడ్డి

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో వైకాపాలు రాహుకేతువుల్లా దేశాన్ని, రాష్ట్రాన్ని తమ రాక్షస పాలనలో తీవ్ర ఆర్థిక, మానసిక సంక్షోభానికి గురిచేస్తున్నాయని వచ్చే ఎన్నికల్లో రెండు పార్టీలకు సరైన బుద్ధి ప్రజలు చెబుతారని కేంద్ర, రాష్ట్రాలపైన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డా.నర్రెడ్డి తులసీరెడ్డి ధ్వజమెత్తారు. ఆదివారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాజీవ్‌గాంధీ 80వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం నగర అధ్యక్షుడు విష్ణుప్రీతమ్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం దేశాన్ని అప్పులపాలు చేసిందని 1947 నుంచి 2014 వరకు 67 సంవత్సరాలలో పండిట్ నెహ్రూమొదలుకొని మన్మోహన్‌సింగ్ వరకు 13 ప్రధానుల కాలంలో కేంద్ర ప్రభుత్వం 46లక్షల కోట్లు అప్పు చేసిందని అదే బీజేపీ ప్రభుత్వం 2014 నుంచి 2023 వరకు కేవలం 9 సంవత్సరాల కాలంలో 109లక్షల కోట్లు అదనంగా అప్పు చేసిందని దుయ్యబట్టారు. మోదీ ప్రభుత్వం దేశాన్ని అమ్మకానికి పెట్టిందని ఇండియా ఈజ్ ఫర్ సేల్ అన్నట్లు గత ప్రభుత్వాలు సంపాదించిన ప్రభుత్వరంగ సంస్థల ఆస్తులను అమ్మకానికి పెట్టిందన్నారు. రాష్ట్రంలోని జగన్ ప్రభుత్వం ల్యాండ్, శ్యాండ్, వైన్, మైన్, ఎర్రచందనం, ఎర్రమట్టి, సబ్సిడీ బియ్యం మాఫియాలను పెంచి పోషించి అవినీతి ఆంధ్రప్రదేశ్‌గా మార్చాడని విమర్శించారు. కరెంటు ఛార్జీలు, ఆర్టీసీ, మద్యం, ఇసుక, పెట్రోల్, నిత్యావసరాల ధరలను సామాన్య మానవునికి అందుబాటులో లేకుండా కొండెక్కించారని విమర్శించారు. వీటన్నింటినీ రూపుమాపాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. పార్టీ వస్తే ఆరు సూత్రాలను ప్రవేశపెడతామని ముఖ్యంగా రూ. 6లక్షల వ్యవసాయ రుణాల మాఫీ, రూ. 500లకే వంటగ్యాస్, నిరుపేద కుటుంబానికి నెలకు రూ.6వేలు ఆర్థికసాయం, రాష్ట్రానికి ప్రత్యేకహోదా, రాయలసీమ, ఉత్తరాంధ్రకు బుందేల్‌ఖండ్ తరహా ప్యాకేజీ అమలు చేస్తామన్నారు. నగర అధ్యక్షుడు విష్ణుప్రీతమ్‌రెడ్డి మాట్లాడుతూ రాబోవు ఎన్నికలకు పార్టీని అన్ని విధాలా ముందుకు తీసుకుపోవడానికి జిల్లాలోని అందరి నాయకుల సమన్వయంతో ముందుకు తీసుకెళతామని యువతను ప్రోత్సహిస్తామన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు నజీర్‌అహ్మద్, చార్లెస్, మధురెడ్డి, సత్తార్, ప్రసాద్‌గౌడ్, శ్రీనివాసులు, మామిళ్లబాబు, మహిళా నాయకురాళ్లు పాల్గొన్నారు.

రాజీవ్‌గాంధీ ఆశయాలకు పునరంకితమవుదాం: కాంగ్రెస్

విశాలాంధ్ర-పులివెందుల: భారత మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ ఆశయాలకు పునరంకితమవుదామని కాంగ్రెస్‌పార్టీ పులివెందుల అసెంబ్లీ ఇన్‌చార్జి వేలూరు శ్రీనివాసరెడ్డి పిలుపునిచ్చారు. స్థానిక కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో ఆదివారం రాజీవ్‌గాంధీ 99వ జయంతి వేడుకలు ఆ పార్టీ శ్రేణుల మధ్య ఆయన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజీవ్‌గాంధీ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ స్వర్గీయ రాజీవ్‌గాంధీ ప్రధానిగా ఉన్న హయాంలో అనేక విప్లవాత్మకమైన మార్పులకు శ్రీకారం చుట్టారన్నారు. రాజీవ్‌గాంధీ హయాంలో సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధికి బాటలు వేశారన్నారు. తండ్రి తరహాలోనే తనయుడు రాహుల్‌గాంధీ కూడా పయనిస్తున్నారన్నారు. ఇటీవల చేపట్టిన భారత్‌జోడో యాత్ర ద్వారా కొత్త ఒరవడిని సృష్టించారన్నారు. ఈ కార్యక్రమంలో పులివెందుల అసెంబ్లీ మైనార్టీ కన్వీనరు బాషా, పులివెందుల పట్టణ, రూరల్, వేముల మండల అధ్యక్షులు శ్రీకాంత్, తిరుపాల్‌రెడ్డి, మహేంద్ర తదితరులు పాల్గొన్నారు.

సైనికుల త్యాగాలు ప్రశంసనీయం

విశాలాంధ్ర-పులివెందుల: భరత మాత ముద్దుబిడ్డలైన దేశభక్త సైనికులు, భారతదేశ సార్వభౌమాధికారానికి, సమైక్యతకు, సమగ్రతకు భంగంవాటిల్ల కుండా , మన సరిహద్దులను కంటికి రెప్పలా కాపాడుతూ, దేశంకోసం తమ ప్రాణాలను సైతం తృణప్రాయంగా వదిలేం దుకు సిద్ధంగా పనిచేసిన సైనికుల త్యాగాలు ప్రశంసీయమని వైసీపీ మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి కొనియాడారు. ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా జాతీయ సేవా కార్యక్రమంలో భాగంగా పులివెందుల మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన 'నా భూమి నా దేశం' శిలాఫలకాన్ని ఆయన ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కనీసం ఏడాదికి ఒకసారైనా, జాతీయ పర్వదినాలలోనైనా సైనికుల త్యాగాలను స్మరించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. పులివెందుల ప్రాంతానికి చెందిన 11 మంది సి.ఆదినారాయణ రెడ్డి, ఎమ్మెస్. సుబ్రహ్మణ్యం, కె. గంగిరెడ్డి, వై శివశంకర్ రెడ్డి, ఆర్.రంగేశ్వరరెడ్డి, పివి మహేశ్వర్ రెడ్డి, ఎం.హర్షవర్ధనరెడ్డి, పి.గంగిరెడ్డి , ఆర్ . సుధాకర్ రెడ్డి, యు. ప్రసాద్ , పి.గంగాధర్ రాయల్ మాజీ సైనికోద్యోగులను ఘనంగా సత్కరించారు. ఆజాదీ కాఅమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా ఒక మంచి దేశభక్తి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి, దేశం కోసం పనిచేసిన మాజీ సైనికోద్యోగులను గుర్తించి సన్మానించిన ప్రభుత్వానికి, మున్సిపల్ కమిషనర్ నరసింహరెడ్డికి, వైయస్సార్సీపి మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ , కౌన్సిలర్లకు ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు మాజీ సైనికోద్యోగులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వల్లెపు వరప్రసాద్, వైస్ చైర్మన్ హాఫీజ్, మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి, వికలాంగుల నెట్వర్క్ అధ్యక్షులు రఘునాథరెడ్డి, కౌన్సిలర్లు కోడి రమణ, పార్నపల్లి కిషోర్ , ఖాదర్, జగదీష్, లక్ష్మీప్రసన్న, భార్గవి , సుజాత, షాహిదా ,రాజేశ్వరి, కో ఆప్షన్ మెంబరు దాసరి చంద్రమౌళి, మున్సిపల్ మేనేజర్ మునికుమార్, ఆర్.ఐ. రఘు, మధు, రాఘవేంద్ర, మెప్మా నాయుడు, మున్సిపల్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

దోమ కాటు వల్ల వచ్చే వ్యాధుల పట్ల అవగాహన

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: జాతీయ కీటక జనిత వ్యాధి నియంత్రణ కార్యక్రమంలో భాగంగా ప్రపంచ దోమల దినంను పురస్కరించుకొని పట్టణంలోని వైఎంఆర్ కాలనీలోని పట్టణ ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో దోమకాటు వల్ల వచ్చే వ్యాధుల పట్ల అవగాహణ కార్యక్రమాన్ని వైద్యాధికారి డా.ఎన్ హిమబిందు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆడ ఎనాఫిలిన్ దోమ వలన మానవులకి మలేరియా వ్యాధి వ్యాపిస్తుందనే విశయాన్ని కనుగొన్న సర్‌రోనాల్డ్ దాస్ 1897ఆగస్టు 20న కనుగొన్న సంధర్భంగా ఆ రోజును గుర్తుచేసుకుంటూ ప్రతి సంవత్సరం ఆగస్టు 20వ తేదిన ప్రపంచ దోమల దినోత్సవం జరుపుతున్నారన్నారు. దోమల ద్వారా మలేరియా వ్యాధి ఒకరి నుండి ఇంకొకరికి వ్యాపిస్తుందని అన్నారు. కావున ప్రతి ఒక్కరు తమ ఇంటిలో పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. పరిసరాల పరిశుభ్రతపై అవగాహణ కల్పిస్తూ దోమల నివారణకు దోమల మందు పిచికారి చేయడం, దోమతెరలు వాడాలని తెలిపారు. దోమల నివారణ మన అందరి భాద్యత అన్నారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటి ఆర్గనైజర్ ఎంపీ సుబ్బారెడ్డి, ఆశాలు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

ఎస్టీయూ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు సన్మానం

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: మండలంలోని ప్రాథమిక మరియు ఉన్నత పాఠశాలల నందు పనిచేస్తూ ఇటీవల జరిగిన బదిలీలు మరియు పదోన్నతుల కారణంగా స్థానచలనం పొందిన ఉపాధ్యాయులకు ఎస్టీయూ బి.మఠం మండలశాఖ అధ్యక్షుడు ఎ.సిద్ధారెడ్డి అధ్యక్షతన ఘనంగా సన్మాన కార్యక్రమంలో ఎస్టీయూ జిల్లా అశాఖ అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు పి.రమణారెడ్డి, వై.వెంకటసుబ్బయ్యలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో పనిచేస్తున్న ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులకు సర్వీసు పరమైన అంశాలతో సహాయ సహకరాలు అందించడంలో ఎస్టీయూ మండల శాఖ చేస్తున్న కృషి ఎనలేనిదన్నారు. కరోనా లాంటి విపత్కర పరిస్థితుల్లోనూ సాటి ఉపాధ్యాయులకు ఏదైనా ప్రమాదాలు జరిగినప్పుడు ఎస్టీయూ స్పందిస్తున్న తీరు అభినందనీయం అన్నారు. తదనంతరం ఎంఈఓ పుల్లయ్య,ఎస్టీయూ నాయకుల చేతులమీదుగా బదిలీలు, పదోన్నతులుపొందిన ఉపాధ్యాయులను శాలువాలు, పూలమాలలతో, జ్ఞాపికలతో ఘనంగా సన్మానించారు.

గ్రామ స్వరాజ్యమే ప్రభుత్వ లక్ష్యం: ఎమ్మెల్యే రఘురామిరెడ్డి

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: గ్రామ స్వరాజ్యంతోనే రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలకు అన్ని గ్రామాలలో ప్రజా పాలనను అధికారుల ద్వారా జరుగుతుందని మైదుకూరు ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మండల పరిధిలోని నేలటూరు గ్రామ పంచాయతీ పరిధిలో నూతన సచివాలయం భవణాన్ని జడ్పీటీసీ సభ్యులు రామగోవిందారెడ్డి, ఎంపీపీ వీరనారాయణరెడ్డి ఆధ్వర్యంలో స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. అనంతరం ఈ సమావేశాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ ప్రతి గ్రామ పంచాయతీ పరిధిలోని ప్రజలు సచివాలయం ద్వారా ప్రజాపాలన కోసం సచివాలయం సిబ్బంది ద్వారా గ్రామస్వరాజ్యాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి తెచ్చాడని గ్రామాలలోనే పరిపాలన పెట్టడం, గతంలో ప్రజలు గ్రామీణ ప్రాంతాల నుండి ప్రభుత్వ కార్యాలయాల్లోకి రావాలంటే ప్రజలు ఇబ్బందులు పడుతూ అధికారుల చుట్టు తిరిగిన సమస్యలు పరిష్కారం కాకపోవడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్ తాను ప్రజల సమస్యల కొరకు సచివాలయ పాలన పెట్టి గ్రామాలలోనే పరిపాలన ఉండే విధంగా చేసిన ఏకైక ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అని, అలాంటి ముఖ్యమంత్రిని ప్రతిపక్ష నేత చంద్రబాబు నాయుడు ప్రభుత్వంపై బురదజల్లడం, అపద్ధ ప్రచారాలు చేస్తున్నాడని అన్నారు. ఆయన తనయుడు వార్డు మెంబర్ కూడ గెలవలేని నాయకుడు అధికార పార్టీపై బురదజల్లడం ఆయనతో పాటు ఆయన దత్తపుత్రుడు పవన్‌కళ్యాన్‌కూడ ఇష్టారాజ్యంగా మాట్లాడుతున్నారని, ఇలాంటి ముఖ్యమంత్రి దేశాలే గర్వపడే విధంగా ఇచ్చిన హామీలు నెరవేర్చుకుంటూ వస్తుంటే ప్రతిపక్షం మాత్రం లేనిపోని ఆరోపణలు చేయడం దారుణం అన్నారు. 14ఏళ్లు ముఖ్యమంత్రి అని చెప్పుకోవడం తప్ప ఆయన చేసిందేమి లేదని అన్నారు. అమ్మఒడితో పాటు అనేక పథకాలను ముఖ్యమంత్రి ప్రారంభించడం జరిగిందన్నారు. తన తండ్రి బాటలోనే తనయుడు నడుస్తున్నాడన్నారు. ఎమ్మెల్యే తనయుడు, సమన్వయకర్త శెట్టిపల్లె నాగిరెడ్డి మాట్లాడుతూ 75సంవత్సరాలలో స్వతంత్ర్యం వచ్చిన గ్రామ స్వరాజ్యం ద్వారా ప్రజల వద్దకే పాలన తెచ్చిన ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి అని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ భార్గవి, యువనాయకులు మణ్యం శంకర్‌రెడ్డితో పాటు మార్కెట్‌యార్డ్ చైర్మెన్ శ్రీమన్నారాయణరెడ్డి, వైకాపా మండల అధ్యక్షులు మేకలరత్నకుమార్ యాదవ్, మండల కన్వీనర్ రాజానాయుడు, పంచాయతీరాజ్ శాఖ ఈఈ రామచంద్రారెడ్డి, ఏఈ ప్రతాప్‌రావు, జిల్లా సర్వశిక్షఅభియాన్ పీఓ ప్రభాకర్‌రెడ్డి, ఎంపీడీఓ వెంగమునిరెడ్డి, సోమిరెడ్డిపల్లె సహకారపరపతి సంఘం చైర్మెన్ సుబ్బారెడ్డి, వైకాపా నాయకులు, కన్వీనర్లు, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

కరువు దరువు - పిండి వంటకాలకు బరువు

విశాలాంధ్ర-పులివెందుల: గతంలో నాగుల చవితి పండుగ వస్తోందంటే పిండి వంటకాలు గుర్తొస్తాయి. పండుగకు వారం రోజులు ముందు ఏ పల్లె చూసినా పిండి వంటకాల గుమగుమలు వెదజల్లుతాయి. అటువంటి పరిస్థితి నేడు కనిపించలేదు. నిత్యావసరాల ధరలు విపరీతంగా పెరిగిన నేపథ్యంలో పిండి వంటకాలు తయారు చేసుకోవాలంటే సామాన్యులు, మధ్య తరగతి ప్రజలకు భారమౌతోంది. ఒకప్పుడు అటు తీపి ఇటు కారా తయారు చేసుకుని వాటిని డబ్బాలలో నిలువ ఉంచుకుని వారం లేదా పది రోజులపాటు ఎంచక్కా ఆరగించేవారు. పిండి వంటకాలకు గోధుమ పప్పు శనగ, జొన్న వంటి పంటలు ఎంతో ఉపయోగపడతాయి. కాలగమనంలో నేటి పరిస్థితులు భిన్నంగా తయారయ్యాయి. యాంత్రిక జీవనం అవలంబిస్తున్న సగటు మానవుడిలో ఎన్నో మార్పులు వచ్చాయి. ప్రతిదీ రెడీమేడ్ తయారీ పైనే ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో బేకరీ షాపులు విచ్చలవిడిగా వెలిశాయి. పిండి వంటకాలు తయారు చేసుకోవడానికి బదులు బేకరీ నుంచి వాటిని కొనుగోలు చేయడానికి చాలామంది ఇష్టపడుతున్నారు. ఒకప్పుడు పట్టణ గ్రామీణ ప్రాంతాలలో నాగుల చవితి పండుగకు వారం రోజుల ముందు నుంచే పిండి వంటలు తయారీ కోసం ముఖ్యంగా మహిళలు పోటీపడేవారు. ప్రస్తుత పరిస్థితుల్లో 20 నుంచి 30 శాతం మినహాయిస్తే మిగతా కుటుంబాలు వాటి తయారీకి స్వస్తి పలికాయని చెప్పవచ్చు. ఇది ఇలా ఉండగా వీటిని తయారు చేయడానికి ఉపయోగించే గోధుమపిండి సెనగపిండి మరికొన్ని వస్తువులు ధరలు విపరీతంగా పెరిగాయి. సామాన్యులు పేదలు మధ్యతరగతి ప్రజలు కొనుగోలు చేయలేనంత స్థాయికి నిత్యావసరాల ధరలు పెరిగిపోయాయి. వీటిని నియంత్రించాల్సిన ప్రభుత్వాలు మిన్న కుండిపోయాయని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. ఈ దఫా ఖరీఫ్ సీజను ప్రారంభమై నెల గడుస్తున్నా ఇంత వరకు చినుకు పడలేదు. అన్నదాతకు కంటిమీద కునుకులేదు. దీంతో మళ్లీ కరవు జాయిలు అలముకున్నాయనే వాదన బలంగా వినబస్తోంది. ఇలాంటి పరిస్థితులలో ధరలు విపరీతంగా పెరిగిన పరిణామాల నేపథ్యంలో పిండి వంటకాలు తయారు చేసుకోవడం అన్న ప్రజలకు ఇటు గ్రామీణులకు తలకు మించిన భారం అవుతుందని చెప్పవచ్చు.

సమస్యల నిలయంలో సగిలేరు గురుకుల పాఠశాల

పట్టించుకోని అధికారులు- ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి వీరపోగు రవి

విశాలాంధ్ర-పోరుమామిళ్ల : కడప జిల్లా బి కోడూరు మండలంలోని సగిలేరు గురుకుల పాఠశాల సమస్యలకు నిలయంగా మారిందని ఎస్.ఎఫ్.ఐ జిల్లా సహాయ కార్యదర్శి వీరపోగు రవి పేర్కొన్నారు. ఆదివారం వారు పాఠశాలను సందర్శించి విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ సగిలేరు గురుకుల పాఠశాలలో 350 మంది విద్యార్థులు ఉండగా వారికి సరైన సదుపాయాలు కల్పించకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వారు పేర్కొన్నారు. పాఠశాలలో విద్యార్థులకు భోజనం సరిగా పెట్టడం లేదని విద్యార్థులు వాపోయారని వారు అన్నారు. మెనూ సక్రమంగా అమలు చేయడం లేదని విద్యార్థులు తెలిపారని వారు అన్నారు. అలాగే సరైనటువంటి గదులు గాని ఫ్యాన్లు, లైట్లు లేక విద్యార్థులు తీవ్ర అవస్థలకు గురవుతున్నారు. అలాగే రాత్రి వేళలో విద్యార్థులకు వాచ్మెన్ ఉన్నా కూడా భద్రత లేని పరిస్థితి ఉందని మరియు నీటి సమస్య చాలా దారుణంగా ఉందని కనీసం తాగదానికి నీళ్లు కూడా లేవని వారు తెలిపారు. ప్లేటు కడగడానికి శుక్రవారం వాటర్ కూడా లేక మెయిన్ రోడ్డుపై ఉన్న బోరింగ్ దగ్గరికి వెళ్లి విద్యార్థులు అందరూ కూడా తీవ్ర ఇబ్బంది పడుతున్నారని వారు అన్నారు. ఆరోజు ఇంఛార్జిగా తెలుగు టీచర్ హాస్ వార్డెన్ గా ఉన్నప్పటికీ కూడా కనీసం వారి పట్ల ఎటువంటి చర్యలు తీసుకోకుండా బాధ్యతారహితంగా నడుచుకోవడం చాలా దారుణమని అన్నారు. ఈ సమస్యల మీద ఎన్నోసార్లు ప్రిన్సిపల్ నిరంజన్‌ని అడుగగా నాకు సంబంధం లేదు అని ఎంతో మంది అధికారులు జిల్లా కలెక్టర్ వచ్చినా కూడా వారే చూసి వెళ్ళిపోయారు ఎవరు కూడా పట్టించుకోలేదు అని నిర్లక్ష్యంగా సమాధానం ఇస్తున్నారని వారు తెలిపారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు ఈ సమస్యను పరిష్కారం చేయకపోతే మండల వ్యాప్తంగా జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఎఫ్.ఐ మండల నాయకులు రాహుల్, విష్ణు, వంశీ, రిషి, కుమార్, తదితరులు పాల్గొన్నారు.

మారిషస్ ప్రభుత్వ పురస్కారానికి

ఎమ్మెల్సీ ఎంపిక కావడంపై హర్షం

విశాలాంధ్ర- సిద్ధవటం : విద్యా రంగానికి, వేలాది మంది విద్యార్థుల బంగారు భవితకు బాట వేసిన కడపలోని సాయిబాబా విద్యా సంస్థల చైర్మన్, ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ ఆన్ ఎయిడెడ్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు(అపుస్మా), మరియు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎంవి రామచంద్రారెడ్డి మారిషస్ ప్రభుత్వం అందించే పురస్కారానికి ఎంపిక కావడం పట్ల అపుస్మా అడిషనల్ జిల్లా జనరల్ సెక్రటరీ పోలు వెంకట సుబ్బయ్య మరియు మిత్రులు హర్షం వ్యక్తం చేశారు. సిద్ధవటం లో శనివారం వారు మాట్లాడుతూ మారిషస్ ప్రభుత్వ విద్యాశాఖ సహకారంతో ఇంటలిజెన్స్ మైండ్ ట్రస్ట్ బి 2023 కు ఎక్స్ లెన్స్ ఇన్ స్కూల్ అవార్డుకు ఎంపిక చేయడం అభినందనీయమన్నారు. ఆగస్టు 23 వ తేదీన మారిషస్ సెక్రటేరియట్లో ఆ దేశ అధ్యక్షుడు చేతుల మీదుగా పురస్కా రాన్ని ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి అందుకోనున్నారనీ చెప్పారు. భవిష్యత్ లో ఆయన మరిన్ని పురస్కా రాలు అందుకోవాలని వారు ఆకాంక్షించారు.

నూతన గృహాలకు లైటింగ్ డిజైన్

డిప్యూటీ సీఎం అంజాద్ బాషా

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : నూతన గృహాలకు విద్యుత్ వెలుగులకై రకరకాల డిజైన్లతో డెక్కన్ లైటింగ్ ప్రైజెస్‌ను ఏర్పాటు చేయడం సంతోషించ దగ్గ విషయమని డిప్యూటీ సీఎం అంజాద్‌భాష అన్నారు. ఆదివారం కడప నగరంలోని ఏడు రోడ్ల సర్కిల్ నందు డెక్కన్ లైటింగ్ ఎంటర్‌ప్రైజెస్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్తులో వ్యాపార రంగంలో దినదినాభివృద్ధి చెందుతూ ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆయన కోరారు. అనంతరం డెక్కన్ లైటింగ్ ఎంటర్ప్రైజెస్ అధినేతలు ఎస్.మహమ్మద్ ఉమర్, ఎస్.మహమ్మద్ బిలాల్‌లు మాట్లాడుతూ గత 18 సంవత్సరాలుగా కడప నగర ప్రజలకు ఇంటికి సంబంధించిన అన్ని రకాల డిజైన్ లైటింగ్ వస్తువులు మావద్ద తీసుకొని మమ్మలను మా వ్యాపార అభివృద్ధికి తోడ్పడ్డారన్నారు. మా షాపులో డిజైన్ లైటింగ్ కొన్నవారికి ఉచితంగా ఇన్స్టాలేషన్ చేయబడును అన్నారు. మా షాప్ ప్రత్యేకత శాండిల్లర్స్ (జూమర్) లభిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ జిబి హాస్పిటల్ డాక్టర్ జహంగీర్ భాష మిత్రులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

చేనేత కార్మికులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటుకు కృషి

టీడీపీ ఇన్‌చార్జి భూపేష్

విశాలాంధ్ర-జమ్మలమడుగు : తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తోగటవీర క్షత్రియులు, పద్మశాలీలు, దేవాంగులు, చేనేత కార్మికులతో సమావేశం ఏర్పాటు చేసిన జమ్మలమడుగు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ చదిపిరాళ్ల భూపేష్ సుబ్బారామిరెడ్డి. ఈ సందర్భంగా భూపేష్ రెడ్డి మాట్లాడుతూ కడప జిల్లా జమ్మలమడుగు నియోజకవర్గంలో సుమారు 40 వేల మంది చేనేత మరియు అనుబంధ వృత్తుల పైన జీవనం సాగిస్తున్నారు. 2024 -టీడీపీ ఎలక్షన్ మానిఫెస్టోలో చేనేత కార్మికుల కొరకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేపిస్తానన్నారు. ఈ సందర్భంగా చేనేత కార్మికులు మాట్లాడుతూ చేనేత కార్మికుల ప్రతి ఇంటికి 200 యూనిట్లు ఉచిత కరెంటు ఇవ్వాలని కోరడం జరిగింది.మైలవరం టెక్సటైల్ పార్క్ ఏర్పాటు చేయాలని కోరడం జరిగింది. చేనేత కార్మికులకు పట్టు, సిల్క్ నూలు, పాలిష్టర్‌ల పైన 30% రాయితీ ఇవ్వాలని. చేనేత కార్మికులకు ఉపాధి హామీ పథకం అనుసంధానం చేసి తద్వారా పని కల్పించాలని కోరడం జరిగింది. ప్రభుత్వం నూలు, సిల్కు డిపోలను జమ్మలమడుగులో ఏర్పాటు చేయాలని కోరడం జరిగింది.చేనేత కార్మికులకు వ్యక్తిగత రుణాలు మంజూరు చేయాలని కోరడం జరిగినది. ఈ కార్యక్రమంలో చేనేత సాధికార కమిటీ రాష్ట్ర కన్వీనర్ చక్రధర్, మైలవరం, పెద్దముడియం, జమ్మలమడుగు మండలాల, చేనేత కార్మికులు పాల్గొన్నారు.

లౌకిక ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందాం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ఇస్లామిక్ నూతన సంవత్సర సందర్భంగా ఆప్‌కి ఆవాజ్ రాష్ట్ర కమిటీ ముద్రించిన పుస్తకాన్ని సోమవారం ఎన్టీఆర్ సర్కిల్ వద్ద ఉన్న టిడిపి బీసీ సెల్ కార్యాలయం వద్ద ఉన్న నాదెండ్ల దస్తగిరి కార్యాలయంలో పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టిడిపి నగర ఉపాధ్యక్షులు కొండా సుబ్బయ్య హాజరై మాట్లాడుతూ మన భారతదేశం లౌకికవాదం కలిగిన దేశం అన్ని మతాలు ఒకటిగానే ఒకరికి ఒకరు సహకరించుకొని ఒకరి పండుగలకు మరొకరు పిలిపించుకొని కలిసి పండగ చేసుకోవడం మన భారతదేశ సంప్రదాయం కనుక భారతదేశంలో ఎన్ని మతాలు ఉన్నా మేమందరం భారతీయులమే అని ఆయన అన్నారు. దేశంలో హిందూ ముస్లిం ఐక్యతతో మతోన్మాదాన్ని దానికి ప్రోత్సహిస్తున్న మతతత్వం పార్టీలను ఈ దేశం నుండి తరిమి వేయాలని దేశంలో ఐక్యతతో ముందుకు పోవాలని లౌకిక ప్రజాస్వామ్యాన్ని కాపాడుకో వాళ్లని ఆప్ కి అవాజ్ రాష్ట్ర కమిటీ ముద్రించిన 1445 ఇస్లామిక్ నూతన సంవత్సరం పుస్తకాన్ని అందులో ఉన్న ప్రాధాన్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ అధికార ప్రతినిధి వరప్రసాద్, జిల్లా బీసీ సెల్ ఉపాధ్యక్షులు నాదెళ్ల దస్తగిరి, ఐదో డివిజన్ ఇంచార్జి బండి జయ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

అంజన్న ఆదాయం రూ.9.64లక్షలు

విశాలాంధ్ర-పులివెందుల: చక్రాయపేట మండలం గండిక్షేత్రంలో వెలసిన వీరాంజనేయస్వామి ఆదాయం రూ.9,64 లక్షలు వచ్చినట్లు ఈవో ముకుందరెడ్డి తెలిపారు. ఆయన మాట్లాడుతూ శ్రావణమాసం తొలి శనివారం సందర్భంగా వీరాంజనేయస్వామి వారిని సుమారు 20వేల మంది దాకా భక్తులు దర్శించుకున్నారన్నారు. జేసీ గణేష్‌కుమార్, శ్రీశైల దేవస్థానం బోర్డు మెంబరు డాక్టర్ కనకదుర్గలు దర్శించుకున్న వారిలో ప్రముఖులు ఉన్నట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా భక్తులకు నిరంతరాయంగా అన్నప్రదాత వితరణ అందించామన్నారు. వివిధ సేవా కార్యక్రమాల సేవా టికెట్ల ద్వారా రూ,3,49,485లు లడ్డుప్రసాదం విక్రయాల ద్వారా రరూ.5,68, 500లు, తాత్కాలిక హుండీ ద్వారా రూ. 40050లు మొత్తం రూ. 9.64పై చిలుకు రాబడి వచ్చిందన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు భక్తులను అలరించాయన్నారు. ఇక రెండో శనివారం భక్తులు ఎక్కువ సంఖ్యలో వచ్చే అవకాశం ఉందన్నారు. భక్తుల సౌకర్యార్థం అన్ని చర్యలు చేపట్టామని ఆయన వెల్లడించారు.

ఘనంగా నాగుల చవితి వేడుకలు

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల నియోజకవర్గ వ్యాప్తంగా ఆదివారం నాగుల చవితి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ పండుగ పట్ల ముఖ్యంగా మహిళలు ప్రాధాన్యత నిస్తారు. పండుగ రోజున కొంత మహిళలు ఉపవాస దీక్షలు పాటించారు. అలాగే పుట్ట వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. నాగదేవతకు చవితి రోజున పూజలు చేయడం వల్ల సర్పదోషాలు తొలగిపోతాయని భక్తుల నమ్మకం. తదుపరి రోజున మళ్లీ నాగ దేవతకు పాలుపోసి ఉపవాస దీక్షలు విరమిస్తారు. సకల సంపదలు కలగాలని, ఆపదల నుంచి గట్టెక్కించాలని, ముఖ్యంగా కరోనా వంటి విపత్కర పరిస్థితులు దరిదాపుల్లోకి కూడా రాకూడాదని దేవుళ్లను వేడుకున్నారు.

తలసేమియా చిన్నారుల కోసం రక్తదానం

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: రాజుపాళెం మండలంలోని కొర్రపాడు గ్రామంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో ఫ్రెండ్ బ్లడ్ డోనార్స్ ఫౌండేషన్ ఫౌండర్ మహమ్మద్ ఉమర్ ఆధ్వర్యంలో తలసేమియా చిన్నారుల కోసం మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ మెగారక్తదాన శిబిరాన్ని రాష్ట్ర బీసీ సంక్షేమసంఘం అధ్యక్షులు, శివాలయం చైర్మెన్ చల్లా రాజగోపాల్ ప్రారంభించారు. ఈ శిబిరంలో యువకులు, గ్రామస్థులు దాదాపు 30మంది స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. ఈ సంధర్భంగా చల్లా రాజగోపాల్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు రక్తదానం చేసి తలసేమియా చిన్నారులను ఆదుకోవాలన్నారు. భయంకరమైన తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం రక్తదాన శిబిరాన్ని నిర్వహించడం ఆనందదాయకం అన్నారు. భవిశ్యత్తులో ఇలాంటి మరిన్ని కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. రక్తాన్ని దానం చేసిన వాళ్ల ప్రాణదాతలుగా కీర్తించబడతారనాన్నరు. స్వచ్ఛందంగా రక్తదానం చేసిన వారిని ఫౌండర్ ఉమర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు జిల్లా ఆసుపత్రి వైద్యాధికారిణి డా.ప్రసన్న, బ్లడ్ బ్యాంక్ సిబ్బంది రోజి, సిరాజ్‌తో పాటు ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా రాజీవ్‌గాంధీ జయంతి వేడుకలు

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: భారత మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్‌గాంధి 79వ జయంతిని పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ కార్మిక విభాగం జిల్లా అధ్యక్షుడు ఆదేశాల మేరకు కార్మిక సమాఖ్య అధ్యక్షుడు అప్పపోగుల ఎల్లయ్య ఆధ్వర్యంలో రాజీవ్ సర్కిల్‌లోని రాజీవ్‌గాంధి విగ్రహానికి పూలమాలలు వేసి పాలాభిషేకం చేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోట్లాది మంది ప్రజల మన్ననలు పొందిన గొప్ప నాయకులు రాజీవ్‌గాంధి అన్నారు. దేశం కోసం ప్రాణాలు అర్పించారని, పేద ప్రజల కోసం, బడుగు బలహీనవర్గాల కోసం తపించారని అన్నారు. కుల,మతాలకు అతీతంగా సమాన పాలన అందించిన గొప్ప నాయకుడు అని అన్నారు. రాజీవ్‌గాంధి ఆశయాలు నెరవేరాలన్న ఇందిరమ్మ రాజ్యం రావాలన్న 2024లో రాహుల్‌గాంధి ప్రధానమంత్రి కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు ఖలందర్, సయ్యద్ మౌలాలి, ఆచారి, శేఖర్, మహమ్మద్ వల్లి, సుబ్బారెడ్డి, మనోహర్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారులను అభినందించిన మాజీ జడ్పీటీసీ

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : ఒంటిమిట్ట మండలం చిన్నకొత్తపల్లె గ్రామంకు చెందిన క్రికెట్ టోర్నమెంట్‌కు ముఖ్యఅతిథిగా హాజరై క్రీడాకారులందరినీ నందలూరు మండలం మాజీ జడ్పీటీసీ శివరామరాజు అభినందించారు. ఆదివారం మండల కేంద్రమైన ఒంటిమిట్ట హరిత హోటల్‌లో పుట్టా హరిప్రసాద్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ జరిగింది. ఈ టోర్నమెంట్ విజేతలకు బహుమతులు అందజేసేందుకు మాజీ జడ్పీటీసీ యల్లటూరి శివరామరాజు ముఖ్యఅతిథులుగా హాజరై విన్నర్స్ అయిన నందలూరు మండలం చింతకాయపల్లె గ్రామానికి చెందిన విన్నర్స్ టీమ్‌కు కప్ అందజేశారు. అలాగే ఒంటిమిట్ట మండలం చిన్నకొత్తపల్లె గ్రామానికి చెందిన రన్నర్స్‌కు కప్ అందజేశారు. ఈ కార్యక్రమంలో కట్టా మల్లికార్జున, కట్ట వెంకటసుబ్బయ్య కట్ట రాజేష్, సురేష్, ప్రేమ్ కుమార్, పలుకూరి శ్రీరాములు, జె.క్రిష్ణయ్య, కె.రాజేష్, కె.ప్రశాంత్, వెంకటేశ్, వినయ్, శివాజి, ప్రణీత్ తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా

మున్సిపల్ కార్మికుల సమస్యలపై

ఆగష్టు 22న ఛలో సీడీఎంఏ కార్యాలయం

విశాలాంధ్ర-కడప రూరల్ : మున్సిపల్ రంగంలో పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ కార్మికులందరినీ పర్మనెంట్ చేసి ఇంజనీరింగ్,విలీన పంచాయతీ కార్మికుల,ఎన్ఎంఆర్,టైం స్కేల్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరిస్తామన్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీల అమలుపై ఆగస్టు 22న చలో సిడిఎమ్ఏ కార్యాలయం గుంటూరుకు మున్సిపల్ కార్మికులందరూ తరలివచ్చి జయప్రదం చేయాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయుసి రాష్ట్ర కార్యదర్శి పి.సుబ్బరాయుడు విజ్ఞప్తి చేశారు.ఆదివారం హెూచిమిన్ భవన్ యందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సుబ్బారాయుడు మాట్లాడుతూ రాష్ట్రంలో 2014 సంవత్సరానికి 5 సంవత్సరాలు పూర్తి చేసుకున్న కాంట్రాక్టర్ కార్మికులను పర్మినెంట్ చేస్తామన్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నిర్ణయం మున్సిపల్ కార్మికులకు అన్యాయం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో అధికారంలోకీ రాకముందు ఔట్సోర్సింగ్ కార్మికులందరినీ పర్మనెంట్ చేస్తామని చెప్పాడని, కరోనా సమయంలో మున్సిపల్ కార్మికులు సేవలు వెలకట్టలేనివి అన్నాడని అమాటలు ఎక్కడకీ పోయాయని ప్రశ్నించారు. ఆప్కోస్ విధానం ఒక లోపభూయిష్టంగా ఉన్నదని కార్మికుల వేతనాల నుంచి కటింగ్ చేసిన ఈపీఎఫ్, ఈఎస్ఐ డబ్బులు సక్రమంగా జమ కావడం లేదని ఆరోపించారు. పర్మనెంట్ కార్మికుల జిపిఎఫ్ ఖాతాలు తెరవకొండ కాలయాపనతో సరిపెట్టకుండా తక్షణం తెరవాలని డిమాండ్ చేశారు. స్కూల్ స్లీపర్లకు,వాచ్మెన్ లకు కనీస వేతనం 15వేలు రూపాయలు ఇవ్వాలని, క్లాప్ డ్రైవర్లకు 18500/-రూ వేతనం ఇవ్వాలనన్నారు.ఈ విలేకరుల సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు జీ. వేణుగోపాల్,ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షులు కేసి.బాదుల్లా, నగర కార్యదర్శి తారక రామారావు, ఉపాధ్యక్షులు కల్వాయి ఈశ్వరయ్య లు పాల్గొన్నారు.

గల్ఫ్ కన్వీనర్ బిహెచ్ ఇలియాస్ ఆధ్వర్యంలో

ఘనంగా ఎమ్మెల్యే రవిరెడ్డి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప పట్టణంలో వై.యస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ ఆఫీసులో గల్ఫ్ కన్వీనర్ ఇలియాస్ బి.హెచ్ ఆధ్వర్యములో ప్రజా నాయకులు కమలాపురం శాసనసభ్యులు పి. రవీంద్రనాథ్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రజానేత జగనన్న ముద్దుల మేనమామ సామాన్య కార్యకర్తలను కూడా గౌరవంగా పలకరించే మంచి మనసున్న నాయకులు డైనమిక్ రాజకీయ నాయకులు కమలాపురం శాసనసభ్యులు పి. రవీంద్రనాథ్ రెడ్డి జన్మదిన వేడుకలు ఎన్నారై గ్రూప్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి సహకారం అందించిన యూఏఈ కన్వీనర్ సయ్యద్ అక్రమ్, ఎన్ఆర్ఐ సభ్యులు షేక్ ఉస్మాన్ కు ఇలియాస్ ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా బిహెచ్ ఇలియాస్ మాట్లాడుతూ కార్యకర్తలకు అనునిత్యం అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరిస్తున్న ప్రజా నాయకులు పి.రవీంద్రనాథ్ రెడ్డికి గల్ఫ్ ప్రవాసాంధ్రుల తరపున హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ ఇలాంటి జన్మదినాలు మరెన్నో చేసుకోవాలని రాజకీయాలలో ఇంకా ఉన్నత శిఖరాలు అధిరోహించాలని, నిండు నూరేళ్ళు సంపూర్ణ ఆయురారోగ్య ఐశ్వర్యాలతో ఉండాలని భగవంతుని ప్రార్థిస్తున్నాం. ఈ కార్యక్రమములో వై.యస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ కువైటీ కమిటీ సభ్యులు యు. రమణ రెడ్డి, ఎన్ఆర్ఐ గ్రూప్ సభ్యులు షేక్ అన్సర్ బాషా, బాబు భై , షేక్ గయాజ్, షేక్ ఉస్మాన్, షేక్ సుల్తాన్, షేక్ జిలాన్,రజబ్ సాబ్, ఎర్రు మల్లికార్జున రెడ్డి, షేక్ ఫారూఖ్ తదితరులు పాల్గొన్నారు.

రాజీవ్‌గాంధీ గొప్ప రాజనీతిజ్ఞుడు: తులసిరెడ్డి

విశాలాంధ్ర-వేంపల్లె: భారత మాజీ ప్రధాని, స్వర్గీయ రాజీవ్‌గాంధీ గొప్ప రాజనీతిజ్ఞుడని పీసీసీ మీడియా చైర్మన్ తులసిరెడ్డి కొనియాడారు. వేంపల్లె కాంగ్రెస్ కార్యాలయంలో ఆదివారం రాజీవ్‌గాంధీ 99వ జయంతి వేడుకలను ఆ పార్టీ శ్రేణుల నడుమ ఘనండా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజీవ్ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం తులసిరెడ్డి మాట్లాడుతూ రాజీవ్‌గాంధీ ఐదేళ్ల ప్రధానిగా, ఆరేళ్ల ఏఐసిసి అధ్యక్షుడిగా అటు దేశానికి ఇటు పార్టీకి అనేక సేవలందించారన్నారు. ఓటు కనిష్ట వయో పరిమితి 21 నుంచి 18ఏళ్లకు తగ్గించారన్నారు. దీని వల్ల ఎక్కువ మంది యువతకు ఓటు ప్రాధాన్యత కల్పించిన ఘనత రాజీవ్‌కే దక్కుతుందన్నారు. స్థానిక ప్రభుత్వాలలోల మహిళలకు 33శాతం రిజర్వేషన్ కల్పించి మహిళా సాధికారతకు కృషి చేశారన్నారు. స్థానిక సంస్థలకు రాజ్యాంగ సవరణల ద్వారా రాజ్యాంగ ప్రతిపత్తి కల్పించి జాతిపిత బాపూజీ కలల సాకారం చేశారన్నారు. దేశంలో సమాచార, ఎలెక్ట్రిక్ విప్లవానికి శ్రీకారం చుట్టిన ఘనత కూడా రాజీవ్‌కే దక్కుతుందన్నారు. స్వర్గీయ రాజీవ్‌గాంధీ జీవన విధానం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అమర్‌నాథరెడ్డి, ఉత్తన్న, నామా వినయ్, ప్రణీత్‌కుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అరసం అఖిల భారత మహాసభల్లో కడప ప్రతినిధులు

విశాలాంధ్ర-కడప వైవీయూ : ఈనెల 20 నుంచి 23వ తేదీ వరకు మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని జబల్పూర్‌లో అభ్యుదయ రచయితల సంఘం అఖిలభారత మహాసభలకు అరసం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్ష వర్గసభ్యులు ఆచార్య నల్లప రెడ్డి ఈశ్వర రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ తుమ్మలూరు సురేష్ బాబు, వైయస్సార్ జిల్లా ఉపాధ్యక్షులు డాక్టర్ సిద్ధ మూర్తి రాజగోపాల్ రెడ్డి, అరసం రాష్ట్ర నాయకులు జి.ఓబులేసు, పెనుగొండ లక్ష్మీనారాయణ, వల్లూరి శివప్రసాద్ తదితరులు హాజరయ్యారు. రచయితలు అందరూ కలసి అరసం పతాక ఆవిష్కరణ చేశారు. ప్రజాస్వామ్య పరిక్షణ ప్రతి ఒక్కరి కర్తవ్యంగా బోధించే నినాదాలు చేశారు. తర్వాత జబల్పూర్ లోని మానస ఆడిటోరియంలో ఆరంభమైన సభలో జాతీయ కార్యవర్గ సభ్యులు రచయితలు అనుసరించాల్సిన విధానాలపై ఉపన్యసించారు. సాయంత్రం జరిగిన ఊరేగింపులో జెండాలు పట్టుకుని కదం తొక్కారు. మణిపూర్‌లో జరుగుతున్న హింసాత్మక సంఘటనలపై తక్షణమే చర్యలు తీసుకొని నరహంతకులను కఠినంగా శిక్షించాలని, బాధితులను ఆదుకోవాలని నినదించారు. మూడు రోజులపాటు జరిగే సభల్లో 21న ఆచార్య ఎన్.ఈశ్వర రెడ్డి "రోల్ ఆఫ్ లిటరేచర్ బిల్డింగ్ ఇన్ బిల్డింగ్ ఏ బెటర్ సొసైటీ " అనే అంశంపై ప్రసంగించనున్నారు. దేశవ్యాప్తంగా వివిన్న భాషల రచయితలు వందల సంఖ్యలో హాజరయ్యారు.

పంచాయతీ ఉప ఎన్నికలలో వైసీపీ ప్రభంజనం: చైర్మన్

విశాలాంధ్ర-పులివెందుల: రాష్ట్రవ్యాప్తంగా జరిగిన పంచాయతీ ఉప ఎన్నికలలో వైసీపీ మద్దతుదారులు ప్రభంజనం సృష్టించారని మున్సిపల్ చైర్మన్ డాక్టర్ వరప్రసాద్ పేర్కొన్నారు. పులివెందుల పట్టణంలో ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ సీఎం జగన్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు , ఆయన అందిస్తున్న పాలనపై ప్రజలకు ఎనలేని విశ్వాసం నమ్మకం ఉన్నాయని ఈ పంచాయతీ ఎన్నికల్లో మరోసారి రుజువు చేశాయన్నారు. ముమ్మందు ఏ ఎన్నికలు వచ్చినా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ముందు ఇతర రాజకీయ పార్టీలు దిగదుడుపేనన్నారు. ఎవరెన్ని పాదయాత్రలు చేసినా ఎవరెన్ని వారాహి యాత్రలు చేసినా చంద్రబాబు ఎన్ని కుయుక్తులతో ప్రజలను మభ్య పెట్టాలని చూసినా ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని మరోసారి ఉప ఎన్నికలు స్పష్టంచేశాయన్నారు. నాలుగు నాలుగు సంవత్సరాల జగన్మోహన్ రెడ్డి పరిపాలన దక్షతకు కులమత వర్గ బేధాలు లేకుండా ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాల పనితీరుకు ప్రజల సంపూర్ణ మద్దతు ఉందనడానికి నిన్న జరిగిన పంచాయతీ ఎన్నికల్లో వైఎస్ఆర్సిపి బలపరిచిన అభ్యర్థులు విజయం సాధించడమే ఇందుకు తార్కాణమన్నారు. 2024 ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రజల సంపూర్ణ మద్దతు తో కుప్పం తో సహా 175 స్థానాలకు స్థానాల లో ఘన విజయం సాధిస్తుందని ఆయన ధీమా వ్యక్తంచేశారు. విలేకరుల సమావేశంలో కౌన్సిలరు రమణ, నూర్ బాషా సంఘం అధ్యక్షుడు ఓతూరు రసూల్, సివిల్‌సప్లై రాష్ట్ర డైరెక్టరు హాలు గంగాధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రమాద బాధితునికి పరామర్శ



విశాలాంధ్ర-పులివెందుల: రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తిని ఆదివారం కాంగ్రెస్ పులివెందుల అసెంబ్లీ ఇన్‌చార్జి వేలూరు శ్రీనివాసరెడ్డి పరామర్శించారు. లింగాలకు చెందిన కాంగ్రెస్ కార్యకర్త లేపాక్షి చిన్నపరీద్ రెండు రోజుల క్రితం బైకుపై వెళ్తుండగా అదుపుతప్పి కింద పడటంతో ఈ ప్రమాదం జరిగింది. ఈ క్రమంలో పులివెందులలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పరీద్‌ను ఆయన పరామర్శించారు. కాంగ్రెస్‌పార్టీ అండగా ఉంటుందని ఆయన ఫరీద్‌కు భరోసా ఇచ్చారు.

మోడీని గద్దె దించుదాం - దేశాన్ని కాపాడుకుందాం

జగన్ ఏకపక్ష నిరంకుశ పాలన నుండి రాష్ట్రాన్ని రక్షించుకుందాం -ఆగస్టు 17 నుండి సెప్టెంబర్ 8 వరకు సిపిఐ బస్సుయాత్ర జయప్రదం చేయండి

ఆగస్టు 30, 31 న కడప జిల్లాలో సెప్టెంబర్ 8న తిరుపతిలో భారీ బహిరంగసభ జయప్రదం చేయండి

గోడపత్రాల విడుదలలో సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర పిలుపు

విశాలాంధ్ర-కడప రూరల్ : ఆగస్టు 17 నుండి సెప్టెంబర్ 8 వరకు సిపిఐ బస్సుయాత్ర జయప్రదం చేయాలని ఆదివారం స్థానిక సిపిఐ కార్యాలయంలో జరిగిన గోడపత్రాల విడుదలలో సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడచిన 9 సంవత్సరాల బిజెపి నరేంద్రమోడీ పాలన అన్ని రంగాల్లో పూర్తిగా విఫలమైంది. స్వతంత్ర ప్రతిపత్తి కలిగిన ఎన్నికల కమీషన్, ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్, సిబిఐ, రిజర్వ్ బ్యాంక్, ఇన్కమాక్స్ తదితర అన్ని వ్యవస్థలను తన చెప్పుచేతల్లో పెట్టుకుని వికృత పాలనకు తెగబడింది. రాజ్యాంగాన్ని, రాజ్యంగ మౌలిక లక్షణాలను తుంగలో తొక్కుతున్నది. పార్లమెంట్ను ఖాతరు చేయడంలేదు. ప్రజాస్వామ్యం గొంతు నులిమి బహుళ సమాఖ్య. వ్యవస్థకు తూట్లు పొడుతున్నది. కడకు న్యాయవ్యవస్థపై కూడా పెత్తనం చలాయించేందుకు చూస్తున్నది. మెజారిటేరియన్ రూల్ను తీసుకురావడానికి బరితెగించి పూనుకుంటు న్నది. ప్రజల మధ్య విభజన తెచ్చి మతోన్మాద రాజకీయాలు చేస్తున్నది. 2014 ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు, వాగ్దానాలు ఏ ఒక్కటీ అమలు చేయకపోగా రైతుల, కార్మికుల, మహిళల, విద్యార్థి, యువజనుల హక్కులను హరించే రీతిలో దుష్టచట్టాలు, 3 వినాశకర వ్యవసాయ చట్టాలు, 44 కార్మిక చట్టాల స్థానంలో 4 కోడ్లు తెచ్చి 29 కార్మిక చట్టాలను మింగివేశారు. శాస్త్రీయ విద్యా విధానానికి తూట్లు పొడుస్తూ జాతీయ విద్యా విధానం పేరుతో విద్యను కాషాయీకరణ చేసేందుకు విశ్వ ప్రయత్నం చేస్తున్నారు. సంవత్సరానికి 2 కోట్ల ఉద్యోగాల మాటమార్చి 4 సంవత్సరాలకే పరిమితమైన అగ్నిపథ్ పథకాన్ని ప్రవేశపెట్టి నిరుద్యోగ సైన్యాన్ని పెంచుతున్నారు. బేటీ బచావ్ - బేటీ పడావ్, నారీశక్తి, మహిళా సాధికారత అని ఒకవైపు ఊదరగొడుతూ, ఇంకోవైపు మహిళలపై దాడులు, అత్యాచారాలు, లైంగిక వేధింపులు నిత్యకృత్యమైనాయి. ఇందుకు సజీవ సాక్ష్యం మణిపూర్ లో జరిగిన, జరుగుతున్న పైశాచిక కృత్యాలు. దళితులపై హింసాత్మక చర్యలు పేట్రేగిపోతున్నాయి. అటవీ హక్కుల చట్టానికి సవరణ చేసి, అటవీ సంపదను కార్పొరేట్లకు దోచిపెట్టి గిరిజనులను నిర్వాసితులుగా మారుస్తూ, వారి హక్కులను కాలరాస్తున్నారు. 75 సంవత్సరాల స్వతంత్ర భారతంలో ప్రజలు, కార్మికులు, ఉద్యోగులు స్వేదం చిందించి సముపార్జించిన ప్రభుత్వరంగ సంస్థలు, బ్యాంకులు, జీవితభీమా, బిఎస్ఎన్ఎల్, ఆయిల్, బొగ్గు, స్టీల్, విమానయాన సర్వీసులు, రైల్వేలు, రక్షణ ఉత్పత్తులు, అంతరిక్ష పరిశోధనలు ఇలా అన్నింటిని ప్రైవేటీకరించడం, కార్పొరేట్ శక్తులకు అప్పగించడం జరుగుతున్నది. 2014కు ముందు అదానీ ఎవ్వరో దేశానికి సరిగా తెలియదు. వందల కోట్లు మాత్రమే సంపద కలిగిన ఆయన మోడీ చలువవల్ల ప్రపంచ కుబేరుల్లో రెండో వ్యక్తిగా నిలిచారు. దేశ సంపదలను లూటీ చేయిస్తున్నారు. అధిక ధరలను అరికడతామని చెప్పిన పెద్దలు అన్ని రకాల నిత్యావసర వస్తువుల ధరలు అమాంతంగా పెంచి ప్రజల నడ్డి విరుస్తున్నారు. 2014 మోడీ అధికారం చేపట్టే నాటికి వంటగ్యాస్ సిలెండర్ ధర రూ.444/- లు ఉంటే నేడు రూ. 1125/- లకు చేరింది. పెట్రోల్, డీజిల్ ప్రపంచంలో అధిక రేటుకు అమ్ముతున్న దేశంలో భారత్ 2వ దేశం. దీనివల్ల జనజీవన వ్యవస్థ ఆర్థిక ఒడిదుడుకులకు గురై సామాన్య, పేద, మధ్య తరగతి జనాలు సంక్షోభంలో కూరుకుపోతున్నారు. రాజకీయ వ్యవస్థలో దుష్ట సాంప్రదాయాలను ప్రోత్సహిస్తున్నారు. అనేక రాష్ట్రాల్లో ఎన్నికైన ప్రభుత్వాలను కూలగొట్టి తమ ప్రభుత్వాలను గవర్నర్ల ద్వారా ప్రతిష్టించుకుంటున్నారు. సాంస్కృతిక రంగంలో పెడదోవలు పట్టించి ఎవరు ఏమి తినాలో, ఏ బట్టలు కట్టుకోవాలో, ఏ మతాలను ఆరాధించాలో అని సెలవిస్తూ, ప్రజల స్వేచ్ఛను కొల్లగొడుతూ వారిని భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. ఇందులో భాగమే సిఎఎ, సిపిఆర్, కామన్ సివిల్ కోడ్ లాంటివి. చరిత్రను తిరగరాస్తూ పాతరాతియుగం నాటి అభివృద్ధి నిరోధక వ్యవస్థ స్థాపనకు కుట్రలు చేస్తున్నారు.ఇలాంటి దుర్మార్గమైన పాలన నుండి దేశాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రజలపై ఉందని తెలియజేయుటకు, మోడీ పీడ విరగడైతే తప్ప దేశానికి రక్షణ లేదనే వాస్తవ విషయాలను ప్రజలతో పంచుకోవటానికి సిపిఐ ప్రచారజాతా జరుగుతున్నది. నేనేమీ తక్కువ తినలేదని రాష్ట్రంలో జగన్మోహన్రెడ్డి పాలన అన్ని విధాల అభాసుపాలైంది. 2019లో నిలబెట్టుకోవాలనే దుష్టచింతనతో కూల్చివేతలకు, కక్షసాధింపు చర్యలకు పూనుకొన్నారు. ఆంధ్రప్రదేశ్ను రాజధాని లేని రాష్ట్రంగా మార్చడానికి ఎన్నిరకాల పల్టీలు కొట్టారో, రాష్ట్రానికి అడుగడుగునా మోసం, ద్రోహం చేసిన కేంద్రం బిజెపి పాలనకు ఊడిగం చేస్తూ విశాఖ స్టీల్ విక్రయానికి, కృష్ణపట్నం, గంగవరం పోర్టులను ఆదానీకి అప్పజెప్పి కాసుల కక్కుర్తితో అధికార వ్యామోహంతో మోడీ పాలనకు వత్తాసు పలుకుతూ రాష్ట్ర ప్రయోజనాలను దెబ్బతీస్తున్నారు. ఇదేం అన్యాయమని అడిగే వారిని - తాను ఇచ్చిన హామీలను, చేసిన జివోలను అమలు చేయమని కోరే వారిని అక్రమంగా నిర్బంధించడం, తప్పుడు కేసులు బనాయిస్తున్నారు. పోలీసు పహారా మధ్య ఇంటికే పరిమితమై పాలన చేస్తున్నారు. 13.50 లక్షల మంది ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లకు తీవ్రమైన అన్యాయం 11వ పిఆర్సి ద్వారా చేసారు. ఇతర రంగాల్లోని కార్మికులపై కత్తికట్టారు. వరదలతో, వర్షాభావంతో నష్టపోతున్న రైతులను పట్టించుకునే ఓపిక, తీరిక లేదు. పోలవరం ఎత్తు 41.5 మీటర్లకు తగ్గించి ఒక లక్ష పైచిలుకు నిర్వాసితుల నోట్లో దుమ్ము కొట్టడానికి, ఉత్తరాంధ్ర సుజల స్రవంతిని పేపర్లకే పరిమితం చేయడానికి, రాయలసీమ ప్రయోజనాలను శాశ్వతంగా గండికొట్టడానికి సిద్ధపడడం చూస్తే ఇంత చేతగాని ముఖ్యమంత్రినా మన 5 కోట్ల ఆంధ్రప్రదేశ్ ప్రజల పాలకుడా అనే అభిప్రాయం వెల్లువెత్తుతున్నది. మహిళలు, దళితులు, మైనారిటీలపై దాడులు నిత్యకృత్యమైపోయాయి. దళితుల ధన, మాన ప్రాణాలకు లెక్కలేదు. జగన్ పాలన అండ చూసుకుని అరాచకమూకలు దళితులను చంపడం, నోట్లో మూత్ర విసర్జనలు చేయడం, పోలీస్ స్టేషన్లలోనే శిరోముండనం చేయడం వంటి దుశ్చర్యలు సాగుతున్నాయి. దేశంలో అన్ని రాష్ట్రాల కంటే మన రాష్ట్రంలో పెట్రోల్ ధర లీటరు రూ.111/- లు, డీజిల్ రూ. 100/-లు. పొరుగు రాష్ట్రాల్లో మన కంటే రూ. 8/- 10/- లు తక్కువ. విద్యుత్ చార్జీలు, చెత్తపన్ను ఇలా అన్నీ భారాలే. ఇవేవీ జగన్ ప్రభుత్వానికి పట్టవు. అప్పుల మీద అప్పులు తేవాలి. ఓట్ల కోసం బటన్ నొక్కాలనే సిద్ధాంతంతో పాలన చేస్తున్న జగన్ చెర నుండి రాష్ట్రాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత ప్రజలపై ఉందనే విషయాన్ని గుర్తుచేయడానికి సిపిఐ ఆగస్టు 17 నుండి సెప్టెంబర్ 8 వరకు బస్సుయాత్ర ద్వారా ప్రచార జాతా నిర్వహిస్తున్నది. ఈ బస్సుయాత్ర ఆగస్టు 17న విశాఖపట్నంలో ప్రారంభమై, సెప్టెంబర్ 8వ తేదీన తిరుపతిలో భారీ బహిరంగసభకు సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా, కార్యదర్శి కే.నారాయణ హాజరవుతారని చెప్పారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సి.సుబ్రమణ్యం, సి.బషీరున్నిస, పి.సుబ్బరాయుడు, జి.వేణుగోపాల్, కేసీబాదుల్లా, గంగాసురేశ్, మునెయ్య, మైనుద్దిన్ తదితరులు పాల్గొన్నారు.

యువత క్రీడల్లో పాల్గొని పథకాల పంట పండించాలి

రాజంపేట యువ నాయకుడు మేడ విజయ శేఖర్ రెడ్డి

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : ఒంటిమిట్ట మండలం చిన్న కొత్తపల్లి గ్రామంలో క్రికెట్ టోర్నమెంట్ ఆదివారం నాడు ఫైనల్ మ్యాచ్ నిర్వహించారు. ఈ సందర్భంగా రాజంపేట యువ నాయకులు మేడ విజయశేఖర్ రెడ్డి (మేడ పెద్దబాబు) టోర్నమెంట్ లో గెలుపొందిన నందలూరు మండలం చింతకాయలపల్లి గ్రామానికి చెందిన విన్నర్లకు 30 వేల రూపాయల నగదును అందజేశారు. అలాగే ఒంటిమిట్ట మండలం చిన్న కొత్తపల్లి గ్రామానికి చెందిన రన్నర్లకు 20వేల నగదు అందించి క్రీడా స్ఫూర్తినిచ్చే లాగా బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి తరం యువత విద్యతోపాటు క్రీడల్లో ఉత్సాహంగా పాల్గొని పథకాల పంట పండించాలని క్రీడల్లో తమ దైన శైలిలో వారి టాలెంట్ నిరూపించుకొని గ్రామానికి విద్య నేర్పిన గురువులకు తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని ఆయన అన్నారు. గత 15 రోజులుగా ఒంటిమిట్ట నందలూరు సిద్దవటం మండలాలకు చెందిన క్రికెట్ క్రీడాకారులు ఎంతో ఉత్సాహంగా ఈ క్రికెట్ టోర్నమెంట్ లో పాల్గొని వారి సత్తా చాటారని అందులో నందలూరు మండలం చింతకాయలపల్లి గ్రామానికి చెందిన యువకులు, విన్నర్‌గా నిలవగా ఒంటిమిట్ట మండలం చిన్న కొత్తపల్లి గ్రామానికి చెందిన యువకులు రన్నర్స్‌గా గెలుపొంది వారి సత్తా చాటారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఒంటిమిట్ట మండల బీసీ సెల్ నాయకుడు తులసి దిలీప్ కుమార్, మండలం చిన్న కొత్తపల్లి గ్రామానికి చెందిన పుట్ట హరి, యువకులు, క్రికెట్ క్రీడాకారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

సీఈఐఆర్ ద్వారా 110 మొబైల్ ఫోన్ల రికవరీ:ఎస్పీ

విశాలాంధ్ర-కడప : కేంద్ర ప్రభుత్వం, డిపార్ట్మెంట్ ఆఫ్ టెలి కమ్యూనికేషన్స్ (డీఓటీ) ఇటీవల నూతనంగా ప్రవేశపెట్టిన సీఈఐఆర్ ద్వారా జిల్లాలో 110 మొబైల్ ఫోన్లు రికవరీ చేసినట్లు జిల్లా ఎస్.పి కెకెఎన్ అన్బురాజన్ తెలిపారు. ఎవరైనా మొబైల్ ఫోన్‌ను పోగొట్టుకున్నా, దొంగతనం చేయబడినా బాధితులు వెంటనే సీఈఐఆర్ పోర్టల్‌లో లేదా సమీప పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలని జిల్లా ఎస్.పి సూచించారు.

"మిషన్ రాయలసీమ" పై విస్తృత ప్రచారం చేస్తున్నాం

జిల్లా సమన్వయకర్త, తెలుగుయువత రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి షేక్ జియాఉద్దిన్

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం మహా పాదయాత్రలో భాగంగా రాయలసీమ జిల్లాలైన కడప, కర్నూలు, చిత్తూరు, అనంతపురం జిల్లాలో పర్యటించినప్పుడు ఇక్కడి నిరుద్యోగులు ఎదుర్కొన్న ప్రధాన సమస్య జాబు లేకపోవడం, వేరే ప్రదేశాలకు ఉపాధి కోసం వెళ్లడం జరుగుతుంది. దీన్ని దృష్టిలో ఉంచుకొని యువగళం పాదయాత్రలో మిషన్ రాయలసీమ డిక్లరేషన్‌ను కడప నందు విడుదల చేయడం జరిగింది. టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాయలసీమ అభివృద్ధి కొరకు చేపట్టిన మిషన్ రాయలసీమ కార్యక్రమం కోసం కడప జిల్లా ముస్లిం మైనారిటీ యువ నాయకులు తెలుగు యువత రాష్ట్ర కార్యనిర్వ కార్యదర్శి షేక్. జియాఉద్దిన్‌ను"మిషన్ రాయలసీమ" జిల్లా సమన్వయకర్తగా నియమించారు. ఈ సందర్భంగా జియాఉద్దిన్ మాట్లాడుతూ యువతకు, ప్రజలకు, రైతులకు మిషన్ రాయలసీమ ప్రాముఖ్యతను కడప జిల్లా వ్యాప్తంగా తిరిగి వివరించే కార్యక్రమం విస్తృతంగా చేస్తున్నామని టీడీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత యువతి యువకులకు వారికున్న సమస్యలు కానీ ఉద్యోగ అవకాశాలను మెరుగు పరుస్తామని వివరిస్తున్నామని తెలిపారు. కడపలో నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో బెస్త సాధికార కమిటీ రాష్ట్ర కన్వీనర్ యాటగిరి రాంప్రసాద్, పార్టీ నగర ఉపాధ్యక్షులు మహమ్మద్ షా, టీఎన్ఎస్ఎఫ్ నగర అధ్యక్షులు అనిల్, పార్టీ మైనారిటీ నాయకులు సయ్యద్ నాయబ్, 5వ డివిజన్ నాయకులు కొమ్మలపాటి చక్రీ, బెస్త సాధికార కమిటీ జిల్లా సభ్యులు పోలి సాయి తేజ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే రవి రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కమలాపురం నియోజకవర్గ ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వైసిపి కడప నియోజకవర్గ సీనియర్ నాయకులు రాష్ట్ర కార్యదర్శి అఫ్జల్ ఖాన్ మీడియాతో మాట్లాడుతూ భవిష్యత్తులో మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని మళ్లీ పార్టీ అధికారంలోకి వచ్చి మరెన్నో రాజకీయ పదవులు అలంకరించాలని ఆయన మీడియాతో కోరారు. అందరితో కలిసి మెలిసి ఉండే రవీంద్రనాథ్ రెడ్డి ప్రజల మన్ననలు పొందుతూ కమలాపురం నుండి రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలవడం సంతోషించదగ్గ విషయం అన్నారు. మూడవసారి ఎమ్మెల్యేగా గెలిచి హ్యాట్రిక్ సాధించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన తనయులు రషీద్ ఖాన్, ఫయాజ్ ఖాన్ కార్యకర్తలు పాల్గొన్నారు.

లింగాల స్టేషన్ ఎస్ఐగా రవికుమార్

విశాలాంధ్ర-లింగాల: లింగాల పోలీస్ స్టేషన్ ఎస్ఐగా రవికుమార్ ఆదివారం భాద్యతలు చేపట్టారు. ఇటీవల జరిగిన బదిలీల్లో భాగంగా లింగాల పోలీస్ స్టేషన్ ఎస్ఐగా ఇది వరకు విధులు నిర్వహించిన హృషికేశవరెడ్డి బదిలీపై వెళ్లారు. ప్రస్తుతం ఆయన స్థానంలో రవికుమార్ బదిలీపై వచ్చి భాద్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మండలంలో శాంతి భద్రతల పరిరక్షణ కోసం తన వంతు కృషి చేస్తాననన్నారు. జూదం, ఎరచంద్రనం రవాణా, మద్యం బెల్టుషాపుల, మట్కా నాటు సారా వంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలనను అంతమొందించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతి ఒక్కరూ శాంతియుత వాతావరణంలో జీవనం సాగించాలన్నదే పోలీస్‌శాఖ ధ్యేయమన్నారు. శాంతి భద్రతల పర్యవేక్షణలో ప్రజా సహకారం కూడా తీసుకుంటామన్నారు. అందుకు ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

దేశాభివృద్ధిలో రాజీవ్ సేవలు మరువలేనివి

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : మాజీ ప్రధాని, భారతరత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ 79వ జయంతి సందర్భంగా యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొజ్జ తిరుమలేష్ కాంగ్రెస్ నాయకుడు ప్రముఖ న్యాయవాది భువన ఏకాదశి రెడ్డి స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి కడప నగరంలోని రాజీవ్ పార్కు వద్ద రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సాంకేతిక మరియు టెలికాం రంగాలలో దేశానికి రాజీవ్ చేసిన కృషి మరువలేనిదని, దేశం కోసం ప్రాణాలర్పించిన త్యాగం రాజీవ్ గాంధీదని కొనియాడారు. తన తల్లి ఇందిరమ్మ ప్రధానిగా ఉన్న కూడా ఎయిర్ ఇండియాలో ఉద్యోగం చేసిన నిరాడంబరత కలిగిన వ్యక్తి రాజీవ్ అన్నారు. రాజీవ్ స్ఫూర్తిని రాబోవు తరాలు ఆదర్శంగా తీసుకోవాలని ఆయన ఆశయ సాధన కోసం పోరాడుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జిలాన్, చంద్రశేఖర్, సాయి, వర్ధన్, హరి కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

యువత సామాజిక సేవలకు పునరంకితంకావాలి: సీఐ

విశాలాంధ్ర-పులివెందుల: నేటి యువత సామాజిక సేవలకు పునరంకితం కావాలని సీఐ రాజు పేర్కొన్నారు. పులివెందుల పట్టణానికి చెందిన వైయస్సార్ విద్యార్థి విభాగం నాయకులు పోరెడ్డి జశ్వంత్‌రెడ్డి,(నాని) జన్మదిన వేడుకలు స్థానిక ముద్దనూరు రోడ్డులోని వికలాంగుల కార్యాలయంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు .వికలాంగుల నెట్వర్క్ అధ్యక్షులు ఇరికిరెడ్డి రఘునాథరెడ్డి అధ్యక్షతన ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన పట్టణ సీఐ. రాజు నాని సమకూర్చిన వాటర్ క్యాన్లను 20 మంది దివ్యాంగులకు పంపిణీ చేశారు.ఈయన మాట్లాడుతూ యువత సన్మార్గంలో పయనించి దేశ పురోభివృద్ధికి తోడ్పాటు అందించాలన్నారు. వికలాంగుల నెట్వర్క్ అధ్యక్షులు రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ పులివెందుల యూత్‌లో మంచి ఫాలోయింగ్ క్రేజ్ ఉన్న నాయకునిగా, వైయస్సార్సీపి యువ కార్యకర్తలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉండే వ్యక్తిగా, విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం అహర్నిశలు కృషి చేస్తున్న యువనేతగా, ముఖ్యంగా వైఎస్ కుటుంబ విధేయుడిగా అందరివాడిగా పేరుతెచ్చుకున్న నాని, ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని, ఆయన జన్మ దినోత్సవం దివ్యాంగుల మధ్య జరుపుకోవడం చాలా సంతోషంగాఉందన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ పార్నపల్లె కిషోర్, వైయస్సార్సీపి యూత్ నాయకులు యోహాన్, మహి, అనిల్, బషీర్, సిద్ధారెడ్డి, సి.ఐ. కుమారుడు కౌశిక్, తదితరులు పాల్గొన్నారు.

ఉప ఎన్నికలలో వైసీపీకి చుక్కెదురు:బీజేపీ

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ఈనెల 19న జరిగిన సర్పంచ్ మరియు వార్డు సభ్యుల ఉప ఎన్నికలలో వైసీపీకి చుక్కెదురు ఎదురైందని బీజేపీ నియోజికవర్గ కన్వీనర్ గొర్రె శ్రీనివాసులు పేర్కొన్నారు. ఆదివారం తన కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో గొర్రె శ్రీనివాసులు మాట్లాడుతూ జరిగిన ఉప ఎన్నికలలో రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు వైసీపీకి వ్యతిరేకంగా ఓటు వినియోగించడం హర్షించదగ్గ విశయం అన్నారు. ఇంతటి దారుణమైన పరిపాలన అందించిన వైసీపీ పాలకులు సమాలోచించుకోవాలన్నారు. జరిగిన ఉప ఎన్నికల్లో క్షేత్రస్థాయిలో పరిశీలిస్తే ముఖ్యంగా ప్రొద్దుటూరు మండలం కొత్తపల్లె పంచాయతీ 13వ వార్డులో వైసీపీ రెబెల్ అభ్యర్థి కొనిరెడ్డి హర్శవర్ధన్‌రెడ్డి ప్రజలు గెలిపించారన్నారు. స్థానిక ఎమ్మెల్యే ఒక్క ఓటుకు రూ.40వేలు పంపిణీ చేసి ప్రలోభపెట్టిన ప్రజలు ఎమ్మెల్యే అభ్యర్థిని తిరస్కరించారన్నారు. ఎమ్మెల్యే స్వయంగా రూ.100కోట్లు సంపాదించామని పేర్కొన్నాడని, డబ్బు సంపాదించే మార్గం ఏమిటో ప్రొద్దుటూరు ప్రజలకు తెలియజేస్తే ప్రజలు కూడ కోటి లేదా రెండు కోట్ల రూపాయలు సంపాదించుకునే అవకాశం ఉంటుందన్నారు. ఈ సమావేశంలో సుబ్రమణ్యం, శరత్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఆజాది కా అమృత మహెూత్సవం

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : ఆజాదికా అమృత మహెూత్సవం కార్యక్రమంలో భాగంగా మేరా మట్టి మేరా దేశ్ కార్యక్రమాన్ని ఆదివారం స్థానిక మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పలు చోట్ల ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా మొక్కలు నాటడం జరిగింది. అనంతరం డిప్యూటీ మేయర్ నిత్యానందరెడ్డి, డిప్యూటీ కమీషనర్ రమణారెడ్డిలు నగరంలోని ప్రజాప్రతినిధులు, స్వాతంత్ర్య సమరయోధులకు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్లు, జిల్లా యూత్ కోఆర్డినేటర్ మణికంత, సీఎంఎం హరిప్రసాద్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొని ఈ కార్యక్రమాలను విజయవంతం చేశారు.

విశాలాంధ్ర



అన్నమయ్య జిల్లా

జిల్లా ఉత్తమ వ్యవసాయ అధికారిణిగా రమాదేవి

విశాలాంధ్ర-పీలేరు: ఉత్తమ వ్యవసాయ అధికారినిగా పీలేరు వ్యవసాయ అధికారిని రమాదేవి ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. పీలేరు వ్యవసాయ శాఖ అధికారినిగా బాధ్యతలు చేపట్టినప్పటి నుండి వ్యవసాయ శాఖలో సంక్షేమ పథకాలను రైతులకు అందించడంలో ప్రత్యేక చొరవ చూపడం అదేవిధంగా ఎరువులు, పురుగు మందులు, విత్తనాలు దుకాణాల యాజమాన్యాలకు రైతులకు సమన్వయం చేయడం, ఆర్ బి కే ల ద్వారా రైతులకు గ్రామీణ స్థాయిలో వివిధ సంక్షేమ పథకాల లబ్ధి చేకూర్చడానికి ఉత్తమ సహకారం అందించడం లాంటి విధులు నిర్వర్తించారు. ఈ క్రమంలో ఉత్తమ వ్యవసాయ శాఖ అధికారినిగా 77వ స్వాతంత్ర దినోత్సవం రోజున అన్నమయ్య జిల్లా రాయచోటి కేంద్రంలో వ్యవసాయ శాఖ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ గిరీషల నుండి ఉత్తమ సేవా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. అంకితభావంతో రైతులకు సేవలు అందించాలని సూచించారు.

బెంగుళూరులో అవార్డు సాధించిన కోడూరు యువకుడు

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : కోడూరు స్థాయిని దాటి అన్నమయ్య జిల్లా ను అధిగమించి బెంగుళూరు స్టేట్ లో వైసిపి సీనియర్ నాయకులు కడప ఉమ్మడి జిల్లా కో ఆప్షన్ నెంబర్ వైఎస్ అన్వర్ భాష మనవడు, ఎంపిటిసి రౌఫ్ తనయుడు చిచ్చర పిడుగు ఫర్దీన్ అహమ్మద్ ఉత్తమ అవార్డు సాధించి రైల్వేకోడూరు పేరును నిలబెట్టారు. యంగ్ ఎంటర్ ప్రైటర్‌గా కోడూరు యువకుడు బెంగుళూరులో 2023 జరిగిన ప్రైడ్ ఇండియా ఈ వెంట్ లో ప్రముఖ సినీనటి శ్రియ చేతుల మీదుగా ఫర్దీన్ అహమ్మద్ అవార్డు అందుకుని చరిత్ర సృష్టించాడు.ఫర్దీన్ అహమ్మద్ అప్రతిహతంగా దూసుకువెళ్లి అనుకున్నది సాధించాడు. ఏకాగ్రత నిరంతర పర్యవేక్షణ,మంచి తనమే అవార్డు సాధించి పెట్టింది.అవార్డు సాధించడం పట్ల బంధువులు, స్నేహితులు, అభిమానులు, శ్రేయోభిలాషులు తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

మైనార్టీ కుటుంబాన్ని పరామర్శించిన జడ్పీ చైర్మన్

విశాలాంధ్ర-సుండుపల్లి : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మైనార్టీ మండల అధ్యక్షుడు రహీం భాష, కో ఆప్షన్ నెంబర్ కలీంభాష కుటుంబాన్ని ఆదివారం జెడ్పీ చైర్మన్ ఆకేపాటి అమర్‌నాధరెడ్డి పరామర్శించారు. ఆదివారం వారు విందు కార్యక్రమం ఏర్పాటు చేయడంతో ఆయన ఆదివారం సాయంత్రం 6 గంటలకు వచ్చి పరామర్శించారు. గత కొద్ది రోజుల క్రితం ఆ కుటుంబంలో వైద్య విద్యార్థి మృతి చెందడంతో ఆ కుటుంబ సభ్యులతో మాట్లాడారు. ధైర్యంగా ఉండాలని కోరారు. కుటుంబానికి అండగా ఉంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైకాపా జిల్లా సంయుక్త కార్యదర్శి ఆరం రెడ్డి, మాజీ ఎంపిటిసి చంద్రనాయక్, వైకాపా నాయకులు ఖాదర్ భాష, మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విందు కార్యక్రమానికి హాజరైన రాజకీయ ప్రముఖులు

విశాలాంధ్ర-సుండుపల్లె : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రహీం భాష సోదరులు జిలాని భాష, అంజద్ భాష, ముజఫర్, ఖదీర్ భాష, కో ఆప్షన్ కలీం భాష కుటుంబ సభ్యులు ఏర్పాటు చేసిన విందు కార్యక్రమానికి రాజకీయ ప్రముఖులు ఆదివారం హాజరయ్యారు. మొదట రాజంపేట శాసనసభ్యులు మేడా వెంకట మల్లికార్జున రెడ్డి విందు కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ నేత మేడా విజయ్ శేఖర్ రెడ్డి పెద్ద సంఖ్యలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఆయన అభిమానులతో కలిసి విందు కార్యక్రమంలో పాల్గొని రహీం భాష కుటుంబ సభ్యులతో మాట్లాడారు. కుటుంబంలో విషాదం జరగడం కుటుంబానికి తీరని లోటు, ఆ భగవంతుడు అండతో సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమాలలో ఎంపీడీవో రామచంద్ర, ఏపీఓ ఢిల్లీ బాబు, ఎంపీపీ రాజమ్మ, జడ్పిటిసి ఇస్మాయిల్,సర్పంచ్ ఆకుల శ్రీనివాసులు, యర్రపు రెడ్డి భాస్కర్ రెడ్డి, వైకాపా సీనియర్ నాయకులు శ్రీనివాసులు రెడ్డి, బిఎల్ నరసింహ రెడ్డి, మాజీ ఎంపీటీసీ మహేశ్వర్ రెడ్డి, కృష్ణారెడ్డి, రహమాన్ ఖాన్, రవికుమార్ రెడ్డి, బాబురెడ్డి, మాజీ ఎంపీటీసీ ఓబులేసు, యర్రపురెడ్డి రామకృష్ణారెడ్డి, బండి ఈశ్వర్ పెద్ద సంఖ్యలో తెదేపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అలరించిన ప్రాచీన జానపద కళల గీతాలాపన

విశాలాంధ్ర-రాయచోటి టౌన్:అన్నమయ్య జిల్లా రాయచోటి కేంద్రంలోని ఎన్జీవో భవనంలో ఉదయం 10 :30గంటల నుండి సాయంత్రం మూడు గంటల వరకు ఈ నెల 22న ప్రపంచ జానపద దినోత్సవ సందర్భంలో భాగంగా మన సంస్కృతి కళా సంస్థ తిరుపతి వారిచే ప్రాచీన జానపద కళల గీతాలాపన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులు రంగాని సహదేవ నాయుడు, కలకట రెడ్డప్ప మాట్లాడుతూ మరుగున పడిపోతున్న ప్రాచీన జానపద కళలు ఆనాటి పల్లె ప్రజల జీవన విధానంలోని ఆచార ,వ్యవహారాల సాంప్రదాయాల నుండి పుట్టినవేనని, జానపదకళలను, కళారూపాల పాటలను వీటిని కాపాడుకోవాల్సిన అవసరం ఉందని వర్తమాన సమాజానికి, భవిష్యత్తు తరానికి అందించే చిరు ప్రయత్నంగా ఈ జానపదకళా గీతాలాపన కార్యక్రమం సంస్థ చేపట్టడం జరిగిందని తెలిపిరి. జానపద గీతాలాపనలో గాయకులు వెంకట శేషయ్య, నాగముని, రెడ్డి బాబు, రామ్మూర్తి రాజు, వెంకటరమణ, నారాయణమ్మ, వీరనాగమ్మ, సిద్ధమ్మ,గంగులమ్మ, జీవానందం, రామా నాయక్ స్వామి, గంప చిన్నక్క, గంగిశెట్టి, రేపం చిన్నక్క , భాస్కర్ రెడ్డి, వెంకట లక్ష్మమ్మ, రామాంజనేయులు, తదితర గాయని గాయకులు పాల్గొని జానపద గీతాలు ఆలపించి అందరిని అలరింపజేశారు. సుండుపల్లె కళాకారుడు బండి ఈశ్వర్ సహాయంతోను డాక్టర్ అమర్నాథ్ సహకారంతో కార్యక్రమం విజయవంతంగా నిర్వహించుకోవడం జరిగింది.

27 మందికి కంటి ఆపరేషన్లు

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: అన్నమయ్య జిల్లా కేంద్రమైన రాయచోటి పట్టణ పరిధిలోని చెన్నముక్కపల్లి గ్రామ పంచాయతీలో గల లయన్స్ కంటి ఆసుపత్రిలో ఆదివారం జరిగిన కంటి వైద్య శిబిరంలో 27 మంది కంటి రోగులకు ఆపరేషన్ లు నిర్వహించారు. ఈ సందర్భంగా రాయచోటి నియోజకవర్గంతో పాటు రాజంపేట, రైల్వే కోడూరు, యర్రావారి పాలెం, కేవీపల్లి, కలకడ, కలికిరి, పెద్దమండెం, గుర్రంకొండ, కదిరి, ఎన్ పి కుంట,చక్రాయపేట తదితర ప్రాంతాల నుండి వచ్చిన 50 మంది కంటి రోగులకు పరీక్షలు నిర్వహించిన వైద్యులు అందులో అర్హులైన 27 మంది రోగులకు ఆపరేషన్లు చేశారు. అలాగే గతంలో ఆపరేషన్ చేయించుకున్న 35 మంది కంటి రోగులకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు, అద్దాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చెన్నూరు అన్వర్ భాష, ఏపీఐఐసీ డైరెక్టర్ శ్రీనివాసులు రెడ్డి,కంటి వైద్యులు సురేష్ బాబు, భార్గవి, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గ్రూప్-1 విజేత ఆనంద్ తల్లిదండ్రులు ఆదర్శనీయులు

- స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వెంకటరత్నం

విశాలాంధ్ర-రాయచోటి:ఇటీవల ఏపీ ప్రభుత్వం విడుదల చేసిన గ్రూప్-1 ఫలితాలలో మంచి ర్యాంకు సాధించి ఎంపీడీవోగా ఎంపికైన రేపన.ఆనంద్ తల్లిదం డ్రులు ఆదర్శనీయులని వై.ఎస్. ఆర్ కడప జిల్లా స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ విజయనగరం వెంకటపతి అన్నారు. స్థానిక శివాలయం వెనుక ఉన్న వారి ఇంటి వద్ద ఆయన ఆనంద్ కు శుభాకాంక్షలు తెలియజేసి తల్లిదండ్రులను సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విధి నిర్వహణలో అంకితభావంతో పేదలపక్షాన నిల బడి ఎటువంటి ప్రలోభాలకూ లోను కాకుండా పనిచేసి మరిన్ని ఉన్నత పదవులు పొందాలని ఆశీర్వదించారు. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ లక్ష్మీ ప్రసాద్, వడ్డెర మేధావులు ఫోరం రాష్ట్ర కన్వీ నర్ జీవానందం మాట్లాడుతూ ఇంతవరకు కుటుంబము అండగా నిలబడిందని, ఇక నుండి మీకు కమ్యూనిటీ సహకరిస్తుందని, మీ విధి నిర్వహ ణలో ధైర్యంగా విధులు నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ప్రైవేటు ఉపాధ్యాయులు, ఆంజనేయులు, వెంకటేశ్వర్లు, చెన్నమరాజు, (చిట్టి), టి.రామాంజులు, డి.శ్రీనివాసులు, డి.శంకరప్రసాద్, వివిధ డిపా ర్ట్మెంట్ ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగులు, టిడిపి వడ్డెర సాధికారత సమితి రాష్ట్ర మెంబర్, రాయచోటి నియోజక వర్గం అధ్యక్షుడు అడ్వకేట్ పి.నాగార్జున, స్థానిక ఈవెంట్ మేనేజ్మెంట్ అధిపతి రేపన.సంజీవ పాల్గొన్నారు.

గ్రామంలో పులి సంచారం-భయభ్రాంతులకు గురైన ప్రజలు

సీసీటీవీ ఫుటేజ్ లో పులి కదలిక దృశ్యాలు

బి.కొత్తకోట-విశాలాంధ్ర : ములకలచెరువు మండలం ఉంగరాల పల్లి గ్రామంలోకి పులి వచ్చిందన్న సమాచారం తెలుసుకున్న ప్రజలు భయభ్రాంతులకు గురయ్యారు. బయటకు వెళ్లకుండా ఇళ్లలోనే ఉండిపోయారు. బంధువులకు, మిత్రులకు ఊర్లోకి రావద్దని ఫోన్లు చేసి మరీ చెప్పారు. వివరాలు ఇలా ఉన్నాయి, ములకలచెరువు మండలం,నాయిని చెరువు పల్లి గ్రామం, ఉంగరాల వారి పల్లి లో శనివారం రాత్రి 9 గంటల సమయంలో పులి సంచరించిన దృశ్యం సీసీటీవీ ఫుటేజ్ లో రికార్డయింది. ఉంగరాల వారి పల్లికి చెందిన మణికంఠ ఇంటి బయట ఏర్పాటు చేసిన సీసీటీవీ ఫుట్టేజిని రాత్రి పది గంటల సమయంలో పరిశీలిస్తుండగా 9 గంటల సమయంలో ఇంటి ఆవరణంలోకి పులి వచ్చి పెరట్లో ఉన్న పిల్లిని ఎత్తుకొని వెళ్లిన దృశ్యాన్ని చూసి భయభ్రాంతులకు గురయ్యాడు. ఊర్లో ఉన్న వారికి సమాచారం అందించి, జాగ్రత్తగా ఉండాలని సూచించాడు. ఫారెస్ట్ అధికారులకు సైతం సమాచారాన్ని చేరవేశాడు. ఈ సంఘటనతో భయభ్రాంతులకు గురైన గ్రామస్తులు ఇళ్ల నుండి బయటకు రాకుండా ఉండిపోయారు. రాత్రిపూట వ్యవసాయ బోర్ల వద్ద ఉన్న రైతులు కూడా ఇంటికి చేరుకున్నారు. ఒక్కసారిగా ఊర్లో నిశ్శబ్ద వాతావరణం ఏర్పడింది. తెల్లవారే వరకు ఎవరు ఇల్లు వదిలి బయటకు రాలేదని గ్రామస్తులు తెలిపారు. పులి అడుగుజాడలను కూడా పరిశీలించడం జరిగిందని అది కచ్చితంగా పులేనని గ్రామస్తులు తెలియజేస్తున్నారు. సమాచారం తెలుసుకున్న ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ సుధాకర్ పులి సంచరించిన ప్రాంతాన్ని పరిశీలించి,గ్రామస్తులతో చర్చించి సీసీటీవీ పేజీలను పరిశీలించారు. ఉన్నతాధికారులకు సమాచారాన్ని చేరవేస్తానని తెలియజేస్తూ ఆదివారం రాత్రి తమ సిబ్బందితో గస్తీ నిర్వహిస్తామని తెలిపారు. పులి యొక్క పాదముద్రలను సేకరించి అది పులి అయ్యుండకపోవచ్చునని అడవి పిల్లి కూడా ఇదే విధంగా ఉంటుందని తమ సందేహాన్ని వెలిబుచ్చారు. ఏది ఏమైనా గ్రామస్తులు జాగ్రత్తగా ఉండాలని, ఒంటరిగా తిరగడం మంచిది కాదని తెలిపారు. ఏదైనా సమాచారం తెలిస్తే వెంటనే తమ దృష్టికి తీసుకు రావాలని తెలిపారు. ఫారెస్ట్ అధికారులు వెంటనే ఈ విషయంపై స్పందించి చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

గడప గడపకు మన ప్రభుత్వంలో శ్రీకాంత్ రెడ్డికి అపూర్వ ఆదరణ

విశాలాంధ్ర-రాయచోటి: రౌతుకుంట గ్రామం సంక్షేమ పథకాలపంటకు నిలయంగా మారింది. జగనన్న ప్రభుత్వంలో ప్రతి ఇంటా సంక్షేమ పథకాలు తలుపుతట్టాయి. రాయచోటి నియోజక వర్గంలో ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గడప గడప కు మన ప్రభుత్వ కార్యక్రమానికి ప్రతి ఊరిలోనూ జోరుగా కొనసాగుతోంది. ఆదివారం సంబేపల్లె మండలం రౌతుకుంటగ్రామ సచివాలయ పరిధిలో ఉదయం 6 గంటలకే గడప గడపకు మనప్రభుత్వ కార్యక్రమాన్ని డీసీఎంఎస్ మాజీ చైర్మన్ ఆవుల విష్ణువర్ధన్ రెడ్డి,ఎంపిపి అవుల నాగశ్రీ లక్ష్మీ, జెడ్ పి టిసి గొర్ల కవిత, ప్రభాకర్ రెడ్డి, మాజీ జెడ్ పి టి సి గొర్ల ఉపేంద్రా రెడ్డి,గొర్ల రమేష్ రెడ్డి, సర్పంచ్ హసీనా, ఎంపిటిసి భద్రయ్య, నూర్, వేణుగోపాల్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి,మాజీ సర్పంచ్ బయన్న, మండల జె సి ఎస్ కన్వీనర్ వడ్డీ వెంకట రమణా రెడ్డి లతో కలసి శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు. బోయపల్లె, దిన్నెమీదపల్లె, వంగిమల్లవాండ్ల పల్లె, సీతారామపురం దుర్గం హరిజన వాడ, కుంటక్రిందపల్లె లలో శ్రీకాంత్ రెడ్డి ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలను వివరిస్తూ, ప్రజా సమస్యలుపై ఆరా తీస్తూ, ప్రజలుతో మమేకమయ్యారు. ఇంటింట శ్రీకాంత్ రెడ్డికి అపూర్వ ఆదరణ లభించింది.ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ నూతన ఒరవడితో జగన్ పాలన సాగుతోందన్నారు. సచివాలయ, వాలంటరీ వ్యవస్థలతో ప్రజల చెంతకు పాలన అందిస్తున్నారన్నారు. జగన్ పాలన ఆదర్శంగా, పారదర్శకంగా కొనసాగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి పొత్తూరి రవీంద్ర నాయుడు, మండల వ్యవసాయ సలహా సంఘ అధ్యక్షుడు వాసుదేవ రెడ్డి, సర్పంచులు నాగరాజు యాదవ్, అమరనాధ రెడ్డి, వెంకటరమణ నాయక్, ఎంపిటిసిలు వరలక్ష్మి కాకులపల్లె రమణా రెడ్డి, శ్రీధర్ రెడ్డి, మాజీ సర్పంచ్ వెంకట్రామిరెడ్డి,జయరామి రెడ్డి, నరసింహా రెడ్డి, వాయల ప్పాటి ఆనంద కుమార్ రెడ్డి, కిషోర్ రెడ్డి, మహేశ్వర, మోటకట్ల భాను,షామీర్, రంగారెడ్డి, వెంకటేశ్వర్లు, అలీ,వెంకటరమణ, బాబ్జాన్, ఆదెయ్య, మద్దిలేటి, సాయిపీర్, మహాదేవ రెడ్డి, తిమ్మయ్య, అల్తాఫ్, హరీష్ కుమార్ రెడ్డి,శేఖర్ రెడ్డి,వేణు, సహదేవ రెడ్డి, భాస్కర్ రెడ్డి, యర్రమరెడ్డి, శంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గ్రామ వార్డు సచివాలయ హెల్త్ సెక్రటరీలకు పనిభారాన్ని తగ్గించాలి

- ఏపీ గ్రామ వార్డు సచివాలయ హెల్త్ సెక్రటరీస్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లీలావతి

విశాలాంధ్ర-రాయచోటిటౌన్:గ్రామ మూడేళ్ల సర్వీస్ పూర్తిచేసిన హెల్త్ సెక్రెటరీలకు ప్రమోషన్లు ఇవ్వాలని, 80 రకాల మొబైల్స్ యాప్స్ పనిభారాన్ని తగ్గించాలని, క్షేత్రస్థాయి ఎ.ఎన్.ఎంలకు బయోమెట్రిక్ హాజరునుండి మినహాయించాలని, ఏపీ గ్రామ వార్డు సచివాలయ హెల్త్ సెక్రెటరీస్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి లీలావతి డిమాండ్ చేశారు. ఆదివారం అన్నమయ్య జిల్లా రాయచోటిలోని ఏఐటీయూసీ కార్యాలయంలో గ్రామ వార్డు సచివాలయ హెల్త్ సెక్రెటరీస్ అసోసియేషన్ అన్నమయ్య జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి అతిథిగా హాజరైన లీలావతి మాట్లాడుతూ 3వేల జనాభాకు ఒక ఎ.ఎన్.ఎంను నియమించాలని, అధికారులు వేసే సమావేశాలు సమన్వయంతో డ్యూటీ సమయంలో వేయాలని, ట్రాన్స్ ఫర్స్ ఇవ్వాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం హెల్త్ సెక్రటరీలకు 2022 పి.ఆర్.సి ప్రకారం రెగ్యులర్ ఎఎన్ఎంతో సమానంగా వేతనాలు, లీవులు, సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రతిరోజు 80 రకాల యాపులలో డేటాను అప్లోడ్ చేయాల్సి వస్తుందని, ప్రభుత్వం ఇచ్చిన ట్యాబ్లు నాణ్యత లేక ఇబ్బందులు ఎదురవుతుంటే పై అధికారులు మాత్రం ఎఎన్ఎంలను భాద్యుల్ని చేస్తూ మెమోలు ఇస్తున్నారని విమర్శించారు. తక్షణం యాపుల పనిభారాన్ని తగ్గించి నాణ్యమైన ట్యాబ్లను ఇవ్వాలని కోరారు. ఇష్టానుసారం ఆన్లైన్ సమావేశాలు నిర్వహిస్తున్నారని, విధి నిర్వహణలో సమయంలో మాత్రమే సమావేశాలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. సచివాలయ హెల్త్ సెక్రెటరీలకు వైద్య ఆరోగ్యశాఖ నిబంధనల మేరకు మూడేళ్ల సర్వీస్ దాటిన వారిని గ్రేడ్ 3 నుండి మెరిట్ ప్రాతిపదికన ప్రమోట్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ, ఏపీ అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్ అసోసియేషన్ ఏఐటీయూసీ జిల్లా కో కన్వినర్ సరోజనమ్మ ఏఐటీయూసీ రాయచోటి పట్టణ కార్యదర్శి పుల్లయ్య, రెడ్డికల, ఉషారాణి, శ్రీవిద్య,యల్లమ్మ,రాణెమ్మ,ధనమ్మ , తదితరులు పాల్గొన్నారు.

గ్రామ స్వరాజ్యానికి ప్రతిరూపం గ్రామ సచివాలయాలు

గ్రామ నూతన సచివాలయ భవన ప్రారంభంలో ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి

విశాలాంధ్ర-రాయచోటి:గ్రామ స్వరాజ్యానికి ప్రతిరూపంగా జగనన్న ప్రవేశపెట్టిన గ్రామ సచివాలయాలు నిలుస్తున్నాయని వైఎస్ఆర్ సిపి రాయచోటి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు, ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి అన్నారు. సంబేపల్లె మండలం రౌతుకుంట గ్రామ నూతన సచివాలయ భవన ప్రారంభంలో డీసీఎంఎస్ మాజీ చైర్మన్ ఆవుల విష్ణువర్ధన్ రెడ్డి,ఎంపిపి ఆవుల నాగశ్రీ లక్ష్మీ, జెడ్ పి టిసి గొర్ల కవిత, ప్రభాకర్ రెడ్డి, మాజీ జెడ్ పి టి సి గొర్ల ఉపేంద్రా రెడ్డి, గొర్ల రమేష్ రెడ్డి, మండల జె సి ఎస్ కన్వీనర్ వడ్డీ వెంకట రమణా రెడ్డి సర్పంచ్ హసీనా ,నూర్,మాజీ సర్పంచ్ బయన్న లతో కలసి శ్రీకాంత్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ సీఎం జగన్ గ్రామ సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసి దేశంలో ఎక్కడా లేని విధంగా పారదర్శకంగా, ప్రతిష్టాత్మకంగా గ్రామ స్థాయిలోనే ప్రజలకు సేవలందిస్తున్నారు. ప్రజా అవసరాల నిమిత్తం మండల, జిల్లా కేంద్రాలకు వెళ్లే అవసరం లేకుండా వ్యయ, ప్రయాసలు లేకుండా చేశారన్నారు. వాలంటీర్ వ్యవస్థ ద్వారా ఇంటి ముంగిటకే సంక్షేమ పథకాలను అందచేస్తున్నారన్నారు.గ్రామ సచివాలయాలకు కోట్లాది రూపాయలుతో శాశ్వత కార్యాలయ భవనాలను నిర్మించి పల్లెల మార్పుకు శ్రీకారం చుట్టారన్నారు. ఎంపిడిఓ నరసింహులు, తహసీల్దార్ మహేశ్వరి భాయి తదితరులు పాల్గొన్నారు.

డిప్యూటీ కలెక్టర్‌ను సన్మానించిన ఇనాయత్

విశాలాంధ్ర-గుర్రంకొండ: సివిల్స్ ఫలితాలు ఉత్తీర్ణత సాధించిన మదనపల్లి ఈశ్వరమ్మ కాలనీకి చెందిన షేక్ ఆయిషా డిప్యూటీ కలెక్టర్‌కు వైసిపి నాయకులు ఇనాయత్ వారి ఇంటికి చేరుకుని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిరు వ్యాపారి ఇంట్లో ఇలాంటి ఆణిముత్యం పుట్టడం మదనపల్లి వాసులకే గర్వకారణమన్నారు. చదువుకు పేదరికం అడ్డు రాదని నేటి విద్యార్థులకు డిప్యూటీ కలెక్టర్‌ఆయుషానే ఆదర్శంగా తీసుకొని తల్లిదండ్రులకు సమాజంలో మంచి పేరు తేవాలని కోరారు.

ఓటరు జాబితా 80 శాతం పరిశీలన

విశాలాంధ్ర-గాలివీడు: పూలకుంట బొరెడ్డి గారి పల్లె పంచాయితీ లలో 214,215, 216 పోలింగ్ కేంద్రాల పరిధిలో80 శాతం ఓటరు జాబితా పరిశీలన జరిగిందని సర్పంచ్ పార్థసారథి రెడ్డి తెలిపారు. ఆదివారం బి ఎల్ ఓ లు,బిఎల్ఏలు మూడు పోలింగ్ కేంద్రాలలో ఓటరు పరిశీలన కార్యక్రమాన్ని చేపట్టారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటరు పరిశీలనలో మిగిలిన 20 శాతం డబుల్ ఎంట్రీ లు,మరణించిన వారు ,గ్రామం వదిలిన వెళ్లిన వారు తొలగించుటకు చర్యలు చేపడుతున్నామని అన్నారు. ఈకార్యక్రమంలో బిఎల్ఓలు భార్గవ, మస్తాన్ బిషపాయతుళ్ళ బిఎల్ఏ లు నాగేశ్వరరావు, వెంకటరమణ, గ్రామ కమిటీ అధ్యక్షుడు వెంకట్రామిరెడ్డి టీడీపీ నాయకులు రామాంజులు రెడ్డి పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర- రామాపురం : ఉచిత వైద్య శిబిరాలను గ్రామీణ ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని లక్కిరెడ్డిపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ కార్ణపు విశ్వనాథరెడ్డి అన్నారు. మండల కేంద్రమైన రామాపురం లోనీ వెంకటేశ్వర హైస్కూల్లో ఆదివారం ఉచిత వైద్య శిబిరం హెరాల్ స్టిక్ హాస్పిటల్ డాక్టర్ నవీద్ అహ్మద్ గుండె వైద్య నిపుణులు వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో వివిధ రకాల సంబంధించిన రోగులకు 100 మంది పైగా చికిత్సలు నిర్వహించారు. ఈ చికిత్సలు గుండె. షుగర్. బిపి. గుండెకు సంబంధించిన స్కానింగ్ తదితర చికిత్సలు చేశారు. రోగులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జడ్పిటిసి వెంకటరమణ స్థానిక సర్పంచులు అయోధ్య పురం నాగభూషణ్ రెడ్డి. మునీర్ భాష. ఎస్ సలీం. అయూబ్ అలీఖాన్. రాష్ట్ర మైనారిటీ పిఎస్టియు కన్వీనర్ మజరుల్ హాక్ శ్రీ వెంకటేశ్వర పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చంద్రశేఖర్ రెడ్డి. ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

వీరభద్రాయంలో ఘనంగా నాగపూజలు

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: శ్రీ వీరభద్ర స్వామి దేవస్థానం నందు ఆదివారం నాగుల చవితి సందర్భంగా నాగుల కట్ట వద్ద నాగపూజ ఘనంగా జరిపించారు. ఈ పూజా కార్యక్రమం యందు ఆలయ చైర్మన్ పోలంరెడ్డి విజయమ్మ, ఆలయ ఈవో డివి రమణారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ పోలంరెడ్డి దశరథ రామ్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు నాగభూషణం, సురేష్, కర్ణాటక భక్తులు పాల్గొన్నారు.

ఘనంగా రాజీవ్ గాంధీ79వ జయంతి

విశాలాంధ్ర-పీలేరు:-పీలేరులోని కోటపల్లి బీసీ హాస్టల్ నందు దివంగత నాయకులు భారత మాజీ ప్రధాన మంత్రి కీర్తి శేషులు భారత రత్న " శ్రీ రాజీవ్ గాంధీ " 79వ జయంతి సందర్భంగా ఎన్.ఎస్.యూ.ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు మద్దెల.అమృత్ తేజ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూల మాల వేసి ఘన నివాళి అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశ ఆరో ప్రధానిగా అతి చిన్న వయసులో తన తల్లి ఇందిరా గాంధీ మరణానంతరం భారత ప్రధాన మంత్రిగా తన చివరి ఊపిరి ఉన్నంతవరకు భారత దేశ ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేసి దేశాన్ని ప్రగతి బాటలో నడిపిన నాయకుడు అలాగే ఈరోజు మనం అందరము ఉపయోగిస్తున్న టెక్నాలజీ అంతటికి ఆజ్యం పోసిన వ్యక్తి మన ప్రియతమ నాయకుడు శ్రీ రాజీవ్ గాంధీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్.యూ.ఐ రాజంపేట పార్లమెంట్ అధ్యక్షుడు సాయిసంపత్ కుమార్,అఖిల్, విద్యార్థులు పాల్గొన్నారు.

నాగుల పూజతో సర్వమంగళ కరం

విశాలాంధ్ర-గాలివీడు:నాగుల చవితి నాడు నాగుల పుట్టకు పూజలు చేసిన మహిళల కు సర్వ మంగళ కరమని వేదండితులు నాగ ఫణి కిషోర్ శర్మ పేర్కొన్నారు.ఆదివారం శ్రావణ మాసం శుద్ధ చవితి పర్వ దినం రోజున మహిలలు వేకుజామునే ఇంటిల్లపాది ఉపవాస దీక్ష లతో నాగుల పుట్టకు పాలు పోసి ప్రత్యేక పూజలు చేశారు.ప్రతి ఏటా నాగుల చవితి పర్వదినాన్ని హిందూ సనాతన సాంప్రదాయ ఆచారాల మేరకు భక్తి శ్రద్ధలతో పండుగ జరుపుకొన్నారు.

బాలికలకు కంటి పరీక్షలు

విశాలాంధ్ర- పీలేరు: వాసవి గ్రేటర్ మరియు వాసవి కపుల్స్ క్లబ్ పీలేరు సంయుక్తంగా చిత్తూరు రోడ్డు లో ఉన్న అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాల యందు 482 మంది విద్యార్థినిలకు కంటి పరీక్షలు నిర్వహించి కంటి చూపు లోపం ఉన్న 60 మంది విద్యార్థినులను గుర్తించి వారిని ఐ ఆసుపత్రికి రెఫర్ చేయడం జరిగినదని వాసవి గ్రేటర్ మరియు వాసవి కపుల్స్ క్లబ్ ప్రెసిడెంట్ జూటూరు అరవింద్ బాబు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాటలాడుతు వాసవి వనిత క్లబ్ ప్రెసిడెంట్ మదనపల్లి వాసవియన్ క్రాంతి రేఖ (మోటివేషనల్ స్పీకర్) బాలికలకు విలువైన వారి భవిష్యత్తుకు అవసరమైన లక్ష్యాల గురించి వాటిని ఎలా చేరుకోవాలి అని దిశా నిర్దేశం చేశారని అన్నారు.ఈ కార్యక్రమానికి జోన్ చైర్ పర్సన్ పామిడి జయచంద్ర, వాసవి క్లబ్ గ్రేటర్ ప్రెసిడెంట్ జూటూరు అరవింద్ బాబు ట్రెజరర్ కొత్తమాసి గోవర్ధన్ ప్రసాద్, వాసవి కపుల్స్ ప్రెసిడెంట్ ఆమూరి మహీధర్ సెక్రటరీ బొగ్గరపు వెంకట సురేష్ వాసవి కపుల్స్ చార్టెడ్ ప్రెసిడెంట్ గ్రంధి నరసింహులు (గణపతి) ఇంచార్జ్ రాచపల్లి రాజేష్ మదనపల్లి ప్రసాద్ ఐ ఇన్స్టిట్యూట్ కో ఆర్డినేటర్ శ్రీనివాసులు విజన్ టెక్నీషియన్స్ ఏ శ్రావణి మరియు జి శ్రావణి గురుకుల పాఠశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ బేబీ కరుణ హెల్త్ ఇన్చార్జ్ కే ప్రమీల పాల్గొన్నారు.